విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 26 నవంబరు 2025 8 పేజీలు

కార్మికులకు సంకెళ్లు... కంపెనీలకు రాచమార్గం

- కనీస వేతనం అమలు ప్రశ్నార్థకం
- ఉద్యోగ భద్రత లేదు
- కనీస సౌకర్యాలు కరువు
- దినదినగండంగా అసంఘటిత రంగ కార్మికుల జీవితాలు
- నేడు దేశవ్యాప్త నిరసనలు

పారిశ్రామికాభివృద్ధి వేగంగా దూసుకు వెలుతున్నా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు మాత్రం వెట్టి చాకిరీకి గురవుతున్నారు.12 గంటల పని తప్పదు..27 రోజులు హాజరు అయితేనే పూర్తి వేతనం..వలస కార్మికుల పరిస్థితి మరింత దారుణం..8 గంటల పని విధానం ఎప్పుడో పోయింది. రోజుకు కనీసం 12 గంటలు పని..పర్మినెంట్ ఉద్యోగం అన్న నిర్వచనమే ఇక లేదు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు,డైలీ వేజ్ పేర్లతో ఉద్యోగ భద్రత లేకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారు. అరకొరవేతనం, కనీస వేతనాలు అడిగే హక్కు లేదు. బోనస్ ఉండదు.సెలవులు ఉండవు. కాగితాలలో ఉన్న సంక్షేమం ఆచరణలో కనిపించకపోవడం కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేకూరుతుంది.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 2019-2020 మధ్య తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు -ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు,సమ్మె హక్కులు,కంపెనీల బాధ్యత వంటి కీలక అంశాలపై కార్మిక వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేయబోతున్నాయని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. పరిశ్రమలు,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఈ చట్టాలు రూపొందాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఉద్యోగాల కోత,కంపెనీల మూసివేత, సమ్మెల నియంత్రణ, కనీస వేతనాల్లో స్పష్టత లేమి వంటి అంశాల్లో కార్మికులపై దెబ్బ,కార్పొరేట్లపై వరంలా వ్యవహరించారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

కంపెనీ మూసి వేయడం సులభం

పారిశ్రామిక సంబంధాలు కోడ్-2020 ప్రకారం ఇకపై 300 మంది వరకు ఉద్యోగులు ఉన్న కంపెనీలు కార్మికులను తొలగించడానికి, లేదా కంపెనీ మూసివేయడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు ఈ సడలింపు 100 మంది సిబ్బంది ఉన్న పరిశ్రమలకు మాత్రమే ఉండేది. కంపెనీ మూసివేతకు పంపిన ఫైల్ కి సంబంధించి ప్రభుత్వం సమయానికి స్పందించకపోతే ఆమోదించినట్లే అనే నిబంధన కూడా తీసుకువచ్చారు. పాలకులు 300 కంటే ఎక్కువగా ఎంచుకోవడానికి కూడా స్వేచ్ఛ ఇవ్వడం కార్మిక వర్గంలో మరింత ఆందోళన కలిగిస్తుంది. కంపెనీలు తమ ఇష్టం వచ్చినప్పుడు ఉద్యోగులను రోడ్డున పడేయడానికి కేంద్రం కంపెనీలకు రాచమార్గం వేసిందని వామపక్ష కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి.

కనీస వేతనం ఎక్కడ

వేతనాల కోడ్-2019లో కనీస వేతనం ఎంత ఇవ్వాలి అన్న కీలక ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇవ్వలేదు. కార్మిక సంఘాలకు నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదని కార్మిక సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. కుటుంబ పరిమాణం వంటి అంశాల ఆధారంగా వేతనం నిర్ణయించాలని చెప్పి అసలు నిర్ణయం మాత్రం కంపెనీల అభిప్రాయాలకే వదిలేసారని కార్మిక లోకం తీవ్రంగా మండిపడుతోంది.

కార్మికుల గొంతుకపై ఒత్తిడి

కొత్త లేబర్ కోడ్ ప్రకారం సమ్మె చేయాలంటే 14 రోజుల ముందుగానే నోటీసు తప్పనిసరిగా మిగతా 2లో..



రైతుకు రాబడి... కూటమి లక్ష్యం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర -అనపర్తి : రైతుకు రాబడి పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, వ్యవసాయ పద్ధతుల్లో మార్పులకు శ్రీకారం చుట్టిందని, అందుకు అనుగుణంగా రైతులు కూడా మూస పద్ధతిలో కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రసాయనాలు తక్కువ వాడి, అధిక ఆదాయం వచ్చే పంటలను పండించాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో, అనపర్తి మండలంలోని పొలమూరు గ్రామంలో రైతన్న.. మిగతా 2లో..

సీపీఐ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఏలూరు జిల్లా కార్యదర్శి
మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - వేలేరుపాడు: భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆ పార్టీలో పనిచేయటం ఎంతో గర్వకారణమన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం అనేక ఉద్యమాలు, పోరాటాలు సీపీఐ కొనసాగిస్తూనే ఉందన్నారు. వెనుతిరగని పోరాటాలతో పేద, బడుగు, బలహీన,కార్మిక,రైతాంగం అనేక వర్గాల లోని లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చిందన్నారు.అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న బూర్జువా పార్టీలకు అనేక సందర్భాల్లో తగిన గుణపాఠం నేర్పిందన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని వర్గాలకు అండగా ఉంటుందని భరోసా చ్చారు. మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టాక 70 శాతం సంపద కార్పొరేట్ కంపెనీలకు చేరిందన్నారు. ఉపాధి అవకాశాలు లేక దేశంలో 50 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. మోడీకి వ్యతిరేక శక్తులను లేకుండా చేయాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.65 లక్షల వ్యతిరేక ఓట్లను మోదీ ప్రభుత్వం తొలగించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోవడం వలన విద్యార్థులకు సర్టిఫికెట్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిగా అందలేదని వెంటనే చెల్లించాలన్నారు. ఏళ్ళ తరబడి నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మిగతా 2లో..

కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర -భీమవరం: కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మితో కలిసి భీమవరం పట్టణం అంతా స్వయంగా ద్విచక్ర వాహనంపై మూడు గంటల పాటు ప్రయాణించి క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ అవరోధాలను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ బంగ్లా నుంచి ప్రారంభమైన ద్విచక్ర వాహన పర్యటన కాటన్ పార్క్, అడ్డవంతెన, అభిరుచి సెంటర్, బాంబే స్వీట్ సెంటర్, అంబేద్కర్ చౌక్, ప్రకాశం చౌక్, రిలయన్స్ సూపర్ మార్కెట్, పోలీస్ బొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఫ్లైఓవర్ డౌన్, యూటర్న్, కామాక్షి దేవి ఆలయం, బస్టాండ్ వెనుక సాయిబాబా ఆలయం మీదుగా, మావుళ్లమ్మ ఆలయం, తాలూకా కార్యాలయం, తిరిగి ప్రకాశం చౌక్ తో ముగిసింది. ఈ పర్యటనలో పోలీస్, మున్సిపల్, రవాణా, రహదారులు మిగతా 2లో..

చరిత్ర చాటేలా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : చరిత్ర చాటేలా నిడదవోలు పురపాలక సంఘ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడి నవంబర్ 30 వ తేదీకి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో, వివిధ సేవా సంఘాల సహకారంతో నవంబర్ 23 నుండి 28 వరకు వేడుకలు నిర్వహించనున్నారు. నిడదవోలు నియోజక వర్గంలో గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు తదితర రూ.131 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిడదవోలు అభివృద్ధిలో భాగస్వాములైన వారిని, నిడదవోలు ఖ్యాతిని మిగతా 2లో..

నేడు దేశవ్యాప్తంగా కార్మికుల నిరసన

విశాలాంధ్ర - అమలాపురం : బ్రిటిష్ ప్రభుత్వం కాలం నుంచి శ్రామిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎవరి ప్రయోజ నాల కోసం రద్దు చేసి 4 కోడ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని ఏటీయూసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కెసత్తిబాబు ప్రశ్నించారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులకు పూర్తిగా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 నవంబర్ 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా ముఖ్య కేంద్రాల్లో నిరసన తెలపాలని 11 కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎన్టీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు-కౌలు రైతుల సంఘాలు సంయుక్తంగా నిరసన వ్యక్తం చేయాలని ఐక్య పోరాట వేదిక నిర్ణయించింది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కమిటీ పిలుపునిచ్చిందని సత్తిబాబు తెలిపారు.

సస్పెండ్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలి: ఈయూ

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: ఏలూరు డిపో పెట్రోలు బంకులో జరిగిన అవకతవకల్లో సస్పెండ్ అయిన వారిని వెంటనే విధుల్లో తీసుకోవాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

కార్మికులు మంగళ వారం నూజివీడు డిపో గేటు ముందు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ పబ్లిసిటీ సెక్రటరీ పి.కృష్ణ ప్రసాద్, విజయవాడ జోనల్ కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, విజయవాడ రీజినల్ ట్రెజరర్ ఆర్ఎస్ ప్రసాద్, డిపో సెక్రటరీ ఈవి కుమార్, డిపో ట్రెజరర్ పిఎస్ రావు కార్మికులు పాల్గొన్నారు.

ఆలోచన విధానాలతోనే వ్యాపార రంగాల అభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ :వ్యాపార రంగానికి ముఖ్యంగా 5 లక్షణాలుండాలని, ప్రణాళిక, సమయపాలన, ఖచ్చితం, కఠినత్వం, దర్జా తెగింపు, ఆలోచన విధానం ఖచ్చితంగా ఉండాలని బిఎన్ఐ భీమవరం టేబుల్ ప్రెసిడెంట్ అవినాష్ దాసరి, సెక్రెటరీ కోట్ల వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ ఫణిభాస్కర్ అన్నారు. భీమవరం

అదుర్స్ బ్లాంకెట్ హాల్లో మంగళవారం బిఎన్ఐ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒక పని చేసే ముందు వాటిని ఇంకా బాగా చేయగలిగే ఆలోచనలు, సృజనాత్మకత ఉండాలని, చేసే ప్రతి పనిలో విలువలు కనిపించాలన్నారు. శ్రీగౌతమి నర్సింగ్ హోమ్ సర్జన్ డాక్టర్ కొంపెల్ల గోపినాథ్, లీడ్ విజిటర్ హోస్ట్ కృష్ణ ప్రసాద్ దాసరి, బదరీ నారాయణ మాట్లాడుతూ సేవ వేరు, వ్యాపారం వేరని, వేటికి ఇవాల్సిన విలువ వాటికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కటికిరెడ్డి వెంకటరత్నం, నానాజీ గుప్తా, కొమ్మల మురళీకృష్ణ, ఇబా నాని తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పురుషులతోపాటు మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి

– సివిల్ జడ్జి సుధారాణి

విశాలాంధ్ర- పాలకోడేరు :"ఆడవాళ్ళపై హింస, వివక్షను మౌనంగా భరించకుండా సంబంధిత అధికారులకు గానీ, పోలీసు వారికిగానీ, మండల న్యాయ సేవా సంస్థ దృష్టికి గానీ తీసుకువస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటారని, మహిళలు పుట్టుక తోటే వివక్షకు గురవు తున్నారని, మహిళలు కూడా పురుషులతో సమానమే అనే భావన సమాజంలో వచ్చిన రోజు మార్పు సాధ్యమవుతుందని, అంగన్వాడీ టీచర్లు

మహిళలకున్న హక్కులను తెలియజేసి చైతన్యపరచాలని భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సుధారాణి అన్నారు. "అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా మంగళవారం పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై హింసను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు ఎంపీడీవో వి.రెడ్డియ్య, తహసీల్దార్ ఎన్.రఘు, ప్యానల్ న్యాయవాది పి.అంబేద్కర్, సబ్ ఇన్స్పెక్టర్ హరిబాబు, ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.పార్వతి, పారా లీగల్ వలంటీర్ కె.చంద్రరావు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీ ఉత్సవాలు (1వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పలువురిని ఘనంగా సన్మానించనున్నారు. మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటినుండి నేటి వరకు పురపాలక సంఘంలో విధులు నిర్వర్తించిన ఛైర్మన్లు, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించనున్నారు. డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఐ లవ్ నిడదవోలు సెంటర్ దగ్గర ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 10 వరకు ఫుడ్ ఫెస్టివల్, ఫ్లవర్ షో, విద్యార్థులకు డ్యాన్స్, క్విజ్, డ్రాయింగ్ కాంపిటీషన్స్, జానపద కళల ప్రదర్శన తదితర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నవంబర్ 27న జిల్లా ఇన్ ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు వేడుకలకు హాజరుకానున్నారు. నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక పురపాలక సంఘం పిలుపునిచ్చింది.

పర్యటన (1వ పేజీ తరువాయి)

భవనాల శాఖ అధికారులు కూడా అనుసరించారు. కాటన్ పార్క్ నుండి మావుళ్ళమ్మ దేవస్థానం వరకు రోడ్డు మార్జిన్ లో ఆక్రమణలు, ప్రకటన బోర్డులు, షాపుల యజమానులు రోడ్డు మార్జిన్ లో వస్తువులను ప్రదర్శించడం, వాహనాలు పార్కింగ్ గమనించిన కలెక్టర్ సంబంధిత షాపు యజమానులను పిలిచి గట్టిగా హెచ్చరించడంతోపాటు, మరొకసారి నిబంధన అతిక్రమిస్తే అపరాధ రుసుము తప్పదని గద్దించారు. పరిశీలిస్తున్న సమయంలో రోడ్డు పక్కన పెట్టి వెళ్లిపోయిన జీప్‌కు రూ.5 వేలు, ఆటోకు ఫైన్ విధించాలని ఆదేశాలు జారీ చేశారు. బస్టాండ్ సెంటర్లో చికెన్ పాపార్స్ షాపు దాదాపు రోడ్డుకు ఆనుకుని నిర్మించడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత షాపు మీకు ఎవరికీ కనిపించటం లేదా, మీరు ఏం పరిశీలిస్తున్నారు అని మున్సిపల్ అధికారులను నిలదీశారు. సాయంత్రం లోపు తొలగిస్తామని ఏటీపీ కలెక్టర్ కు బదులిచ్చారు. పర్యటనలో భీమవరం ఆర్డీఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, జిల్లా రవాణా అధికారి కె.కృష్ణారావు, తహసీల్దార్ రావి రాంబాబు, టౌన్ సీఐ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, ఎంహెచ్ఓ సోమశేఖర్, ఏటీపీ ఎం.శ్రీలక్ష్మి, ట్రాఫిక్ సిఐలు, ఎస్సైలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కూటమి లక్ష్యం (1వ పేజీ తరువాయి)

మీకోసం..కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ అధికారులతో మాట్లాడి రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండి రైతు పండించిన పంటను చివరి గింజ వరకు కొనే ఏర్పాట్లను చేయాలని సూచించారు. అనంతరం అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో జరిగిన సభలో పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అనపర్తిలో జరుగుతున్న "రైతన్న మీకోసం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని రైతులు గమనించాలని కోరారు. గతంలో రైతులు ధాన్యం ఇచ్చి నెలల తరబడి చెల్లింపుల కోసం తిరిగిన రోజులు ఇక లేవని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు ధాన్యం ఇచ్చిన 4 గంటలలోపే చెల్లింపులు చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల అధిక వాడకం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. బలభద్రపురంలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు ఆందోళనకరమని పేర్కొన్నారు. భారీ సబ్సిడీ ఉన్నప్పటికీ రసాయన వినియోగం తగ్గి, ప్రకృతి వ్యవసాయం పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ఆర్డీవో, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు తుమ్మల బాబు, సివిల్ సప్లై సహకార సంస్థ అధ్యక్షులు సుధీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నిర్వహించాలి (1వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. గిరిజనులు తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ సాగుభూముల్లో పరిశ్రమలు నిర్మించడం సమంజసం కాదన్నారు. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని వేల ఎకరాల భూమికి పెద్దవాగు ప్రాజెక్టు ఎంతో అవసరమని దానిని వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. పార్టీ సభ్యత్వం త్వరితగతిన పూర్తి చేయటంతో పాటు మరింత పెంచాలన్నారు. శాఖ సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలు గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఖమ్మంకు వందల సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లాలి

డిసెంబర్ 26న ఖమ్మంలో జాతీయస్థాయి శత జయంతి వేడుకలకు మండలం నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోని నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి ఆ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మునీర్, కారం ధర్మయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము,జిల్లా సమితి సభ్యులు పిట్టా ప్రసాద్,బంధం రమాదేవి, స్థానిక నాయకులు మడివి కామయ్య, బంధం అర్జున్, పిట్టా వీరయ్య, ప్రసాద్,కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య నాయకులు కరటం సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాచమార్గం (1వ పేజీ తరువాయి)

ఇవ్వాలి. ఆకస్మిక నిరసనలకు అవకాశం లేకుండా నిబంధనలు, యాజమాన్యం విధానాలపై వ్యతిరేకంగా సామూహిక సెలవులు పెట్టకుండా నియంత్రణ ఉండేలా నిబంధనలు విధించారు. సమ్మె హక్కును దెబ్బతీసి ప్రశ్నించే గొంతుకను ప్రభుత్వం నొక్కేస్తుందని నిబంధనలు తెలుపుతున్నాయి.

కార్పొరేట్లకు సడలింపులు

కంపెనీలు కార్మిక చట్టాలు ఉల్లంఘించినా ఇప్పటివరకు ఉన్న జైలు శిక్షలను తొలగించి సాధారణ జరిమానాలతో సరిపెట్టే విధంగా కోడ్‌లు ఉన్నాయని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఈపీఎఫ్, ఈఎస్ఐ,గ్రాట్యుటీ,లాంటి కీలక హక్కులపై స్పష్టమైన నిబంధనలులేవు. కార్మిక సంఘాలను బలహీనపరిచేలా 51 శాతం సభ్యత్వం నిబంధనను తీసుకురావడం కూడా తీవ్ర విమర్శలకు కారణమవుతుంది. వ్యవసాయ కూలీలు,నిర్మాణ రంగ కార్మికులు,ఈ కోడ్ లలో ఎక్కడా కనిపించరు.వీరి గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవడంపై కార్మిక వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రమాదకర పరిశ్రమలలో పనిచేయడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై కూడా స్పష్టమైన రక్షణ చట్టాలు లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అంధకారంలో కార్మికుల జీవితాలు

కార్మికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నిర్దాక్షిణ్యంగా శ్రమ దోపిడీ చేస్తున్నాయి. కార్మికులకు కంపెనీలు మురికి గదులలో త్రాగునీరు,విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా వసతి కల్పిస్తున్నాయి.రేకుల షెడ్లలో వదల సంఖ్యలో కార్మికులు నివసిస్తున్న దృశ్యం ఘోరం. పరిశ్రమలలో భద్రతా చర్యలు శూన్యం.రసాయన,ఫార్మా, ఎలక్ట్రానిక్ రంగాలలో భద్రతా చర్యలు లేకపోవడం వల్ల తరచూ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి.పరిశ్రమల విస్తరణతో దేశ ఆర్థిక వృద్ధి పెరుగుతున్నప్పటికీ ఆ వృద్ధిని నిర్మిస్తున్న కార్మికుల జీవితం మాత్రం అనిశ్చితిలో అణిచివేతలో ప్రమాదంలోనే కొనసాగుతోంది. కార్మికులకు రక్షణ చట్టాలు,కనీస వేతనాలు,భద్రత,అనే అంశాలకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

నాసా స్పేస్ పోటీలకు చైతన్య విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- ఏలూరు : విద్యార్థి దశ నుండే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే సైన్స్‌లో అపార జ్ఞానాన్ని సంపాదించవచ్చని చైతన్య ఐపిఎల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వి.దుర్గారావు హితవు పలికారు. స్థానిక విద్యానగర్ శ్రీ చైతన్య పాఠశాలలో 2025-26 సంవత్సరానికి సంబంధించి స్పేస్ (ప్రాజెక్టు నాసా

పోటీలకు ఎంపికైన విద్యార్థులకు నాసా కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దుర్గారావు విద్యార్థులను అభినందిస్తూ వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి తమ కరిక్యులమ్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఆర్.ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జివిఆర్ పరమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అంతరిక్ష పరిశోధనలు తెలుసుకుంటే ఎంతో ఉన్నతమైన జ్ఞానాన్ని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజియం సుంకర పార్థసారథి, ఆర్ఐ ఉదయ్ భాస్కర్, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర రావు, పాఠశాల డీన్ సుధాకర్ బ్యాచ్ ఇంచార్జి కెవి.లక్ష్మణ్ కుమార్, ఐపిఎల్ ఇంచార్జి సత్యనారాయణ, ప్రైమరీ ఇన్చార్జి అరుణ, పీ-ప్రైమరీ ఇన్చార్జి రూప్సీ రాణి, నాసా ఇంచార్జి బాబాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

ఏడు దశాబ్దాల వైభవం సింగరాయపాలెం షష్ఠి ఉత్సవాలు

విశాలాంధ్ర-ముదినేపల్లి: జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్టి కల్యాణ మహోత్సవములు స్వామి వారిని పెండ్లి కుమారుడిని చేసి స్వామివారి పుట్టలో పాలు పోయడంతో ప్రారంభమవుతాయి. 70 వసంతాల చరిత్ర గల ఈ పుణ్యక్షేత్రం ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం

సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లో ఉంది. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం దిన దిన ప్రవర్ధమానం చెందుతూ కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా అనేక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. శీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని ఈనెల 25న పెండ్లి కుమారుడిని , అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేస్తారు. 26న ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్వామి వారి పుట్టలో పాలు పోసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 27న పూజలు, 29న రథోత్సవం, 30న తెప్పోత్సవం, డిసెంబర్ 1న రుద్రాభిషేకం, 3న అష్టోత్తరశతకార్చన, 4న సుబ్రహ్మణ్యహవనం , 7న అఖండ మహా అన్నసమారాధనతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. గంగా శ్రీదేవి తెలిపారు.

చికెన్ వ్యర్థాల రవాణా వాహనం సీజ్

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రవాణా అవుతున్న కోళ్ల వ్యర్థాల వాహనాలను దెందులూరు పోలీసులు సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాదు నుండి తోకలపల్లి వెళ్తున్న కోళ్ల వ్యర్థాల

రవాణా చేస్తున్న ఏపీ 39 డబ్ల్యుజి ఐచర్ వాహనాన్ని దెందులూరు పోలీసులు మంగళవారం తెల్లవారుజామున సీజ్ చేశారు. లారీతోపాటు వాహన యజమాని అయిన పెదపాడు మండలం వసంతవాడ గ్రామానికి చెందిన పవన్ కుమార్ పైన కేసు నమోదు చేశారు. కోళ్ల వ్యర్థాల సరఫరా వాహనం నడిపే డ్రైవర్ సాంబశివరావుతో పాటు తోకలపల్లికి చెందిన చేపల చెరువు రైతు కొండలపైన కేసు నమోదు చేశారు. హైదరాబాదులో సరఫరా చేస్తున్న సరఫరాదారుడు పైన మొత్తం నలుగురిపై కేసు నమోదు చేశామని దెందులూరు పోలీసు స్టేషన్ ఎస్ఐ ఆర్. శివాజీ తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు: డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజేబుల్ డే వారోత్స

వాలు బ్రోచర్ ను మంగళవారం ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఏలూరులో దివ్యాంగులకు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని అన్నారు. ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కుందేటి జయరాజు,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో డిసెంబర్ 3 నుండి 7 వరకు ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో పాటు జిల్లా అధికారులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి జి.భూలక్ష్మి, నాయకులు పల్లెం వెంకటేశ్వరరావు,కే మదన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

ఎమ్మెల్యే రాధాకృష్ణ

విశాలాంధ్ర- తణుకు: కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. మంగళవారం రైల్వే స్టేషన్ కి వెళ్లే సి సి రోడ్డు నిర్మాణం పనులను

ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు ఎక్కువ రద్దీగా ఉండటంతో శిథిలావస్థకు చేరిందని దీంతో కోటి 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. శాశ్వత ప్రాతిపదికన తణుకు ఫ్లైఓవర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు సి సి రోడ్డు నిర్మాణం 21 అడుగుల వెడల్పుతో పది అంగుళాల ఎత్తులో నిర్మాణం జరుగుతుందన్నారు. ఈయన వెంట మునిసిపల్ కమిషనర్ టి రామ్ కుమార్ ,మున్సిపల్ డి ఈ ఈశ్వరరెడ్డి ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో మూడోరోజు మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించ బడుతున్న స్పెషల్

క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి డిజిటల్ ట్రాన్సాక్షన్స్ మీద సైబర్ సెక్యూరిటీస్ మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూ కొంత డేటాను గూగుల్ ఫామ్స్ ద్వారా సేకరించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.స్వరూప రాణి డిజిటల్ ట్రాన్సాక్షన్స్ మీద విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వలంటీర్లు ముందు డిజిటల్ మీద అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటరమణ కార్యక్రమాల్ని కోఆర్డినేట్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ పర్వీన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న లారీ పట్టివేత

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి. క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లిలో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా గుర్తించినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస నుండి హైదరాబాదుకు సుమారు 70 గోవులను తరలిస్తున్నట్లు తెలిపారు. గోవులను హనుమాన్ జంక్షన్ లో ఉన్న గోశాలకు తరలించినట్లు తెలిపారు.

జాతీయ నిరసనదినం జయప్రదం చేయండి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు నవంబర్ 26న జాతీయ నిరసనదినం విజయవంతం చేయాలని ఎఐటియుసి నాయకులు పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి తాడేపల్లిగూడెం ఏరియా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వివిధ కార్మిక సంఘాల సమావేశాలలో యూనియన్ నాయకులు మాట్లాడారు. సి.డబ్ల్యూ.సి. గోడౌన్స్,పడాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశాలకు ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనా కాలంనుండి నేటివరకూ గత నూట ఐదు ఏళ్ళుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి నాలుగు కార్మికకోడ్లను అమలులోకి తెచ్చిందని, దాంతో కార్మికులు యజమానులకు వెట్టి బానిసలుగా మారతారని అన్నారు.దీనికి వ్యతిరేకంగా నవంబర్ 26న నిర్వహిస్తున్న జాతీయ నిరసన దినం

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లా డుతూ కార్మిక సంఘాలతో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా కార్మికకోడ్లను అమలు చేయడం దారుణ మన్నారు. ఉద్యోగ కార్మిక వర్గాలనుండి ఎదురవుతున్న తీవ్ర ఆగ్రహావేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికకోడ్లను ఉపసంహరించి, కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగహక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో కార్మికులు పాల్గొనాలని కోరారు.

27న సీసీఎల్ఏ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి

ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

విశాలాంధ్ర-ఏలూరు: నిషేధిత,ఫ్రీ హోల్డ్ భూములపై ఇచ్చిన ఆదేశాలు టిడిపి ఎన్నికల హామీలకు భిన్నంగా పేదలకు అన్యాయం చేసేలా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.యం.యు), (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు) జిల్లా కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు, పి.రామకృష్ణ మంగళవారం స్థానిక స్ఫూర్తి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల భూములను పెత్తందార్లకు, కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా చర్యలు ఉన్నాయని, తక్షణమే అఖిలపక్ష సమావేశం జరిపి భూ సమస్యపై సమగ్ర విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి తప్పించిన ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అక్టోబర్ రెండోతేదీ నాటికి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు ప్రకటించారని, ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు,భూ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తులు, వ్యవసాయ కార్మిక సంఘాలతో భూ కమిటీలను నియమించి సమగ్రంగా చర్చించి నిజమైన పేదలకు,సన్న, చిన్నకారు రైతులకు న్యాయం చేకూర్చేలా ముందుకెళ్లాలని కోరారు. 1970 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జిల్లాల్లో సుమారు 32 లక్షల ఎకరాల మిగులు భూములను పేదలకు పంచినట్లు ప్రభుత్వాలు తెలియజేశాయని,

ఇందులో సుమారు 15 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమై పెద్దల చేతుల్లో ఉన్నట్లు గత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమంగా అనర్హుల ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకొని నిజమైన లబ్ధిదారులకు ఇస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. దీనికోసం 40 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరిపి భూములను గుర్తించి గ్రామసభల్లో బహిర్గతం చేస్తామని ఈ ప్రభుత్వం అధికారికంగా మెమో విడుదల చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు జరిగినప్పటికీ ఇప్పటి వరకు ఆ జాబితాను బహిరంగ పర్చలేదని, అనర్హుల నుండి ఒక ఎకరం బయటికి తీసి భూములు కోల్పోయిన పేదలకు ఇవ్వలేదని మండిపడ్డారు. తక్షణమే అన్యా క్రాంతమైన అసైన్డ్ భూములను నిజమైన అర్హులకు ఇవ్వాలని కోరారు. ఈనెల 27న జరుగుతున్న సిసిఎల్ కార్యాలయందగ్గర మహాధర్నానంతరం ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిపి రానున్న కాలంలో భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్నద్ధమవుతామని హెచ్చరించారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవాలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో బయ్యన్నగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నుండి వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి ఘనంగా నిర్వహించబడతాయని బయ్యనగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కోరుకొండ లలిత తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పలు క్షేత్రాలలో బయ్యనగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నాడు వెలసిన స్వయంభు వల్లి దేవసేన

సుబ్రహ్మణ్యస్వామి ఒకరు అని, పోలవరం నియోజకవర్గంలో రాజకీయ నాయకులు వారి గెలుపు కోసం రాజకీయ ప్రస్తానాన్ని ఇక్కడ నుండే ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఎస్‌కే ఎస్‌డి విద్యార్థినిలకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర- తణుకు: ఆదికవి నన్నయ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ ఇంటర్ కాలేజీ కం యూనివర్సిటీ సెలక్షన్స్‌లో తమ కళాశాల విద్యార్థి నిలు ప్రథమ స్థానాన్ని సాధించా

రని ఎస్ కె ఎస్ డి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు లక్ష్మీ సుందరి భాయ్ తెలిపారు. ఈనెల 22వ తేదీన పెనుగొండలోని ఎస్ వి కె పి అండ్ డాక్టర్ కె ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజీలో ఈ పోటీలు జరిగా అన్నారు. ఈ పోటీల్లో బీకాం ఒకేషనల్ తృతీయ సంవత్సరం చదువుతున్న పి బిందు స్రవంతి, జి అశ్విని భవాని, కి వినయ్ దుర్గ, బి శిరీష, బీఎస్సీ కంప్యూటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని డి చంద్రలేఖ పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించినట్లు వివరించారు. డిసెంబర్ 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఆదికవి నిర్ణయం యూనివర్సిటీ తరుపున గీతం యూనివర్సిటీ లో జరుగు సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు తమ విద్యార్థినిలు బీకాం ఒకేషనల్ తృతీయ సంవత్సరం చదువుతున్న పి బిందు స్రవంతి, టి వినయ్ దుర్గ. జి అశ్విని భవాని ఎంపికయ్యారని తెలిపారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజేతలను కళాశాల కరస్పాం డెంట్ అండ్ సెక్రెటరీ చిట్టూరి సత్య ఉషారాణి అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం రత్నకుమారి అధ్యాపకులు ఆధ్యాత్మికత సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు

మాట్లాడుతూ ప్రపంచం లోనే ఏ దేశానికీ లేని అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగం మన కుందని, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పిన ఘనత మనదేనన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భారత రాజ్యాంగం అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎల్.నరసింహారావు, అధ్యాపకులు డాక్టర్ పి.అరవిందస్వామి, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, ఎస్.లక్ష్మీకాంతం, జి.ఉమామహేశ్వరి, డి.వి.వి.సిహెచ్ సత్యనారాయణ, జి.ప్రసాద్ బాబు, ఈ.సత్యనారాయణ, వీ.సురేష్, కె.రామకృష్ణ, మురళి, నరసింహారావు, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

రావిచర్లలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - నూజివీడు :రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నూజివీడు మండలం రావిచెర్ల

గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ రూపొందించిన పంప్లేట్లను రైతులు సమక్షంలో వ్యవసాయ అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధంగా ఉంటుందని, రైతాంగ సంక్షేమం కోసం రైతులకు పలు పథకాలలో సబ్సిడీలు అందిస్తూ సులువైన సాగు చేసుకునేందుకు వెసులుబాటు కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మరీదు శివ నాగమణి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లావు మురళీమోహన్, గ్రామ ఉపసర్పంచ్ ముల్లంగి మోషే తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థులు న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకుంటే సమాజంలో రాణించగలరని తమ హక్కులను కాపాడుకోగలరని ప్రముఖ న్యాయవాది ఎన్.సత్య విజ్ఞాన దేవి పేర్కొన్నారు. మంగళవారం ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజ నీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవంతో పాటు జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవం అన్ని ఒక రోజునే వచ్చాయని వీటిని కూడా విద్యార్థులు గమనించాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి.హెచ్.వి.ఎస్ రామకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సహాయ కోఆర్డినేటర్ డాక్టర్ కె ఎన్ వి సత్యనారాయణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

హింసను నివారించినపుడే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర - గణపవరం: మహిళలపై, బాలికలపై హింసను నివారించినపుడే సమాజాభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ తాడేపల్లిగూడెం ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ టి లక్ష్మీ సరస్వతి అన్నారు. మంగళవారం గణప వరం ఎంపీడీవో కార్యాలయంలో ఒక్కరోజు ట్రైన్ ప్రోగ్రాం ఐసీడీఎస్, మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో నినాదంతో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినంలో భాగంగా గణపవరం ఎంపీడీవో ఆర్. బేబీ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ,వీఆర్వోలకు మహిళా పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ హింస అంటే కుటుంబ హింసనా, సమాజ హింసనా అని వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1098,181,100 హెల్ప్ లైన్ నంబర్లను ఉపయోగించు కోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో పల్లి వెంకట సత్యనారాయణ ఐసిడిఎస్ గణపవరం ప్రాజెక్ట్ సూపర్వైజర్ జి జి బి విజయలక్ష్మి పిప్పర సూపర్వైజర్ జి. చంద్రవతి వీఆర్వోలు సెక్రటరీలు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్. నం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఎఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్- 500 009.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 3(1) తో చదివే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసు.

టు, రుణగ్రహీత: 1. శ్రీ గంధం శివ రామ కృష్ణ, నెం.2-15-53, ఆనోకోడేరు, కాలువగట్టు, శివరావు పేట, ఉండి రోడ్డు, భీమవరం వార్డు- 36, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201.
హామీదారు: 2. శ్రీ గంధం కృష్ణ ప్రసాద, నం.2-15-53, అనకోడేరు, కాలువగట్టు, శివరావు పేట, ఉండి రోడ్డు, భీమవరం వార్డు- 36, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201.
ప్రధాన రుణగ్రహీతగా నం.1 (దీనిలో చిరునామాదారు నం.2, హామీదారుగా చేరారు) ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం "ఎస్ఐబి హౌస్", టి.బి.రోడ్, మిషన్ క్వార్టర్స్, త్రిస్సూర్ - 680001, కేరళ మరియు దాని ప్రాంతీయ కార్యాలయాలలో ఒకటైన భవనం నంబర్. 157/6, మొదటి అంతస్తు, సీహెచ్ఎఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిక్కు విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్- 500 009 మరియు దాని శాఖలలో ఒకటి - భీమవరం, డోర్‌నెం.1-1-17, వార్డ్ నెం.2, వివిఎన్ఆర్ అరేనా, జువ్వలపాలెం రోడ్, సూర్యనారాయణపురం, భీమవరం పి.ఓ, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534202, నుండి 06.11.2020 & 09.11.2020 తేదీలలో అవసరమైన పత్రాలను అమలు చేయడం ద్వారా మరియు క్రింద షెడ్యూల్ చేయబడిన హామీగా పెట్టిన ఆస్తుల ద్వారా (ఇకపై సెక్యూర్డ్ ఆస్తులుగా సూచిస్తారు) **రూ.16,38,000/- (రూపాయలు పదహారు లక్షల ముప్పై ఎనిమిది వేలు మాత్రమే)** రుణ సౌకర్యాలను పొందారు. ఈ ఖాతాలను మా ఎకౌంట్స్‌లో 03-10-2025న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. 28-అక్టోబర్-2025 నాటికి **రూ.15,29,142.52 (పదిహేను లక్షల ఇరవై తొమ్మిది వేల నూట నలభై రెండు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీలు మరియు వ్యయాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ మేము 29.10.2025న చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేయడమైనది. అయితే, పైన పేర్కొన్న నంబర్ 1 & 2 ఈ నోటీసును తీసుకోకుండా తప్పించుకుకోవడంతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది. కాబట్టి, ఈ నోటీసు ద్వారా మీరందరూ ఈ నోటీసు అందిన 60 రోజులలోపు మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా కోరుతున్నాము. లేని పక్షంలో, తదుపరి సూచన లేకుండా పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడం ద్వారా క్రింద షెడ్యూల్ చేయబడిన హామీగా పెట్టిన ఆస్తులను ఎన్‌ఫోర్స్ చేయకుండా మేము నిరోధిస్తామని తెలియజేయడమైనది.
చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, మీరు మా నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను విక్రయించడం లేదా వాటితో లావాదేవీలు నెరపడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గాల (సాధారణ వ్యాపార విధానంలో కాకుండా) ద్వారా బదలాయించడం ద్వారా పైన పేర్కొన్న ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయడం నుండి నిరోధించబడ్డారని/నిషేధించబడ్డారని మీరు గమనంలోకి తీసుకోవాలి. చట్టం ప్రకారం రుణగ్రహీత మరియు హామీదారులకు వ్యతిరేకంగా ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కారాలకు భంగం వాటిల్లకుండా ఈ ప్రకటన జారీ చేయబడిందని దయచేసి గమనించండి.
హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

ఆస్తి వివరాలు:

శ్రీ గంధం శివరామకృష్ణ సొంత ఆస్తి- పశ్చిమగోదావరి జిల్లా, తణుకు తాలూకా, కొమరవరం గ్రామం వద్ద సర్వే నం.20/2లో భవనం మరియు ఇతర అన్ని నిర్మాణాలు, మెరుగుదలలు, ప్రస్తుతమున్న అనుభవ హక్కులు మరియు తత్సమానమైనవాటితో పాటు 108.47 చదరపు గజాలు (94.72 చదరపు గజాలు + 82.5 చదరపు గజాల ఉమ్మడి దారి నుండి 13.75 చదరపు గజాల విస్తీర్ణం అనగా 1/6 వంతు అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా) యొక్క ఆస్తి మొత్తంగా. మరింత విపులంగా తణుకు రిజిస్ట్రార్ ఆఫీస్ నందు తేదీ: 07-11-2020 నాటి సేల్‌డీడ్ నం.6600/2020లో వివరించబడింది. **హద్దులు: 94.72 చదరపు గజాలు:** ఉత్తరం: 2వ ఐటెమ్ యొక్క ఉమ్మడి దారి, దక్షిణం: నున్న ప్రసాద్ భూమి, తూర్పు: తులసి మౌనిక భవనం, పడమర: మేళ్ల పద్మావతి భవనం. **హద్దులు: 13.75 చదరపు గజాలు** (82.5 చదరపు గజాల ఉమ్మడి దారి నుండి 13.75 చదరపు గజాల విస్తీర్ణం అనగా 1/6 వంతు అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా) ఉత్తరం: ఫ్లాట్ నం.294 స్థలం, దక్షిణం: 1వ ఐటెమ్ స్థలం, తూర్పు: లేఅవుట్ ప్లాన్ రోడ్డు, పడమర: నున్న స్వామి భూమి.

తేదీ: 24.11.2025, ప్రదేశము: హైదరాబాద్ **అధీకృత అధికారి**

సీఎం పర్యటన స్థలం పరిశీలన

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు డిసెంబర్ ఒకటో తేదీన ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే పత్సమట ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జేసీ అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రతినిధి రఘు ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలు, గోపీనాథ పట్నం, గొల్లగూడెంలో పర్యటించారు. హెలిపాడ్, పింఛన్ల పంపిణీ, ప్రజలు రాజకీయ నాయకులతో వేరువేరుగా సమావేశాలకు అనువైన స్థలాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎక్కడెక్కడ సీఎం పర్యటిస్తారో తెలియాల్సి ఉంది.

రైతును రాజును చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - నరసాపురం: రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం, కేపీ పాలెం, పేరుపాలెంలో నిర్వహించిన "రైతన్నా! మీ కోసం" కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజుతో కలసి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, సాటిలైట్ టెక్నాలజీ ద్వారా పంటల పర్యవేక్షణ, రైతులకు అందిస్తున్న వివిధ మద్దతు పథకాల పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలలో ఎదుర్కొంటున్న భూముల నమోదు సమస్యలు, ఆధార్ లింక్ ఇబ్బందులు వంటి అంశాలను సంబంధిత అధికారులతో చర్చించి, వాటి పరిష్కారా నికి తక్షణ చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, గుబ్బల నాగరాజు, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మారాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - నరసాపురం: మహిళా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ప్యానెల్ న్యాయవాది డి. చాముండేశ్వరి అన్నారు. మహిళలపై హింస నిర్మూలనా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యలమంచిలి మండలం కలగంపూడి గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశ్ అధ్యక్షత నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళలు ఉద్యోగ పరంగా, కుటుంబ పరంగా వివక్షకు గురైనపుడు, ధైర్యంగా ఉండి చట్టపరంగా న్యాయం పొందే హక్కు రాజ్యాంగం, న్యాయస్థానాలు కల్పించా న్నారు. మహిళల పట్ల హింస నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. న్యాయవాది ఎన్ .శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ ఎ. సుధా మాట్లాడుతూ గృహహింస చట్టం 2005 లో ఏర్పాటు చేశారని, ఆడపిల్ల అనే వివక్షత కలగకుండా ప్రతి మహిళా ఆడపిల్లల ను ఉన్నత విద్య వ్యవస్థను నిర్వీర్యం చేయకుండా పరిరక్షణకు పాటు పడాలని పేర్కొన్నారు. లీగల్ సర్వీసెస్ సభ్యులు వై.డి ఫణికర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు చూడకపోతే పిల్లలైన వారి మీద నర్సాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో సీనియర్ సిటిజన్‌ట్రిబ్యునల్ లో అప్లికేషను పెట్టుకుంటే న్యాయం పొందవచ్చు అని వివరించారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వి. సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళకు సమాన హక్కులు ఉన్నాయన్నారు. స్త్రీ ఏదైనా ఆపద కలిగినప్పుడు 112 కి ఫోన్ కాల్ చేస్తే తక్షణమే సంబంధిత పోలీస్ సిబ్బంది రక్షణ కల్పిస్తారు అని పేర్కొన్నారు. యలమంచిలి పోలీసు సిబ్బంది పి కుమార్ రాజు, పియల్ వి యం. విజయకుమార్, ఐసి డీఎస్ సూపర్ వైజర్ పద్మవతి, అంగనవాడి సిబ్బంది,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12 (1744533)/2019/డి.బి **తేది : 24-11-2025**

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో **షార్టు టెండరు నోటీసు నెం.18 (1-4) /BHI//General/2025-26/E2 లోని జనరల్ నిధుల నుండి 4 పనులకు గాను రూ.13.18 లక్షలతో** ఇ-ప్రొక్యురుమెంటు ద్వారా **టెండర్లు** జి.వో.ఎం.ఎస్ నెం: 94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుతున్నవి. మిగిలిన వివరములు ఇప్రొక్యూరుమెంటు మార్కెట్టు **www.tender.apeprocurement.gov.in** లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో. జిల్లా (సెల్ **9849906540, 9849906543**) వారిని సంప్రదించగలరు.

కమిషనరు,
భీమవరం పురపాలక సంఘం

ట్రాక్టర్ బోల్తా

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: జామాయిల్ పుల్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మం గారి గుడి మలుపు వద్ద మంగళవారం బోల్తా కొట్టింది. వివరాల ప్రకారం అశ్వరావుపేట మండలం కావడిగుల్ల గ్రామం నుండి బుట్టాయిగూడెం మీదగా జంగారెడ్డిగూడెం వెళ్తున్న పుల్ల ట్రాక్టర్ అధిక వేగంగా రావడంతో వీర బ్రహ్మంగారి గుడి మలుపు వద్ద ఒక్కసారిగా బోల్తా కొట్టింది. ఈ ప్రమాద సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో డ్రైవర్ తో సహా ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ట్రాక్టర్లో ఉన్న పుల్లల లోడు ప్రక్కనే ఉన్న 11కె వి విద్యుత్ స్తంభం పై ఒక్కసారిగా పడటంతో స్తంభం విరిగి ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఐస్ క్రీమ్ తయారీ కేంద్రం విజిలెన్స్ తనిఖీ

విశాలాంధ్ర- భీమవరం టౌన్: భీమవరం ఇండస్ట్రీ ఏరియాలో ఉన్న ఒక ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కె.నాగేశ్వర రావు, రీజినల్ విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారి ఆదేశాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం పట్టణం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో విజిలెన్సు, ఆహార తనిఖీ అధికారులు,తూనికలు కొలతల అధికారులు సంయుక్తంగా ఐస్ క్రీం తయారీ కేంద్రం అయిన మెస్సెర్స్ సూర్య తేజ ఫుడ్స్ నందు తనిఖీ చేయగా షాపులో గడువు తీరిన 4 రకాల ఐస్ క్రీములను గుర్తించి వాటి నమూనాలు సేకరించి విశ్లేషణ కొరకు ల్యాబ్‌కు పంపారు. ఆహారభద్రత చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. తక్కువ తూకం ఉన్న ఐస్ క్రీంలు మరియు ఎటువంటి ధృవీకరణ లేనటువంటి రెండు కాటాలను గుర్తించి తూనికలు కొలతల చట్ట ప్రకారం మొత్తం 2 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్సు ఎస్సై కె. సీతారాము, తూనికలు కొలతల అధికారి, వి.మోహనరావు, ఆహార తనిఖీ అధికారి శ్రీ రామి రెడ్డి పాల్గొన్నారు.

భోగోలులో పోలింగ్ కేంద్రాలు మార్పు

విశాలాంధ్ర-లింగపాలెం: భోగోలులో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాల భవనం శిథిలమవ్వటంతో వీటిని మార్చేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఉన్న 247,248,249 నంబరు గల పోలింగ్ కేంద్రాలను సచివాలయం, పంచాయతీ కార్యాలయం,రైతుసేవా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ వెట్రిసెల్వికి ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు.కొత్తగా కేటాయించే పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా అన్ని సదుపాయాలు ఉన్నట్లు గుర్తించామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈయనతో పాటు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సుధీర్, గ్రామ రెవెన్యూ అధికారి రంగారావు ఉన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామాల పరిశుభ్రతకు అధికారులంతా కృషి చేయాలని జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి ఏవి సుబ్బారాయన్ తెలిపారు. మండలంలో దిప్పకాయలపాడు గ్రామపంచాయతీని ఆయన మంగళవారం సందర్శించారు. గ్రామంలో పలు వీధులలో ఆయన పర్యటించి , వర్మీ కంపోస్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడా కూడా కనపడకుండా తడి చెత్త పొడి చెత్తను వేరువేరు చేసి వర్మీ కంపోస్ట్ వద్ద నిల్వ చేయాలని అన్నారు. డ్రైనేజీలు పూడికతీతలు, పరిసరాల పరిశుభ్రతను నిర్వహించాలని ఆయన పలు సూచనలను పంచాయతీ కార్యదర్శి ఎం. అనిల్ కు సూచించారు.

రైతన్న మీకోసంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - దేవరపల్లి : రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో సిహెచ్ నాగార్జునరావు సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామా రావు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ వెటర్నరీ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు ముఖ్యంగా ప్రభుత్వం అందించే పథకాలు గురించి ఎంపీడీవో నాగార్జున వివరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో నాగార్జున రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఖాతాలో జమ చేశారని అన్నారు. సొసైటీ చైర్ పర్సన్ ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ పథకంలో ఇప్పటికే రైతులకు రెండు విడతలలో 14వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారని అన్నారు రైతుల సంక్షేమమే కోటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని రామారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ బి లు పి భవాని సురేఖ అగ్రికల్చర్ అసిస్టెంట్ భార్గవి వెంకన్న బాబు నవీన్ కుమార్ విఆర్ఓ పండు ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ రైతులు సుంకర భాస్కర రావు ఎలమటి అక్కిరాజు దాపర్తి కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో గల భారతీయ వికలాంగుల వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ చేశారు దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామానికి చెందిన నరహరిశెట్టి గాంధీ చలి కాలం వచ్చిన సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు అందజేశారు ఆశ్రమ నిర్వాహకుడు కాగిత భాస్కరరావు దాత నరహరిశెట్టి గాంధీని అభినందించారు . ఈ కార్యక్రమంలో పొట్ల జగన్మోహనరావు దూళిపూడి రవీంద్ర కొటికలపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర - నల్లజర్ల : గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్లజర్ల ఎంపీపీ. బంక జయలక్ష్మి సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో సభకు ఎంపీడీవో సిహెచ్ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడారు.ఈ సభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు చేపట్టిన పనులను వివరించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత, పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. తహశీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ రెవెన్యూ పరంగా మండలంలో తెలికిచెర్ల గ్రామంలో ఫ్రీ సర్వే పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ సింహాద్రి రావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నులు, మంచినీటి పన్నులు వసూలు చేయడంలో దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అనంతపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి మృతికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల సొసైటీ చైర్మన్ రావూరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ, అచ్యుత శివాజీ, వ్యవసాయ శాఖ అధికారి. బి సోమశేఖర్, విద్యాశాఖ అధికారి. సత్యనారాయణ, వెలుగు ఏపీఎం శ్యాంసుందర్, పంచాయతీ రాజ్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, డిప్యూటీ తాసిల్దార్, వెటర్నరీ ఏడిఈ. సిడిపిఓ మమ్మీ, ఏ పీ ఓ త్రిమూర్తులు, దోబచెర్ల సర్పంచ్ తాడిగడప బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఆఫీస్ సూపర్డెంట్ సిహెచ్ పివి సుబ్బలక్ష్మి ఉద్యోగులు పాల్గొన్నారు.

విజన్ -2 వార్షిక ప్రణాళిక శిక్షణ

విశాలాంధ్ర - నల్లజర్ల : గ్రామస్థాయి నుండి విజన్2 వార్షిక ప్రణాళికలు సిద్ధం చేయాలని వెలుగు ఏపీఎం శ్యాం సుందర్ పిలుపునిచ్చారు. నల్లజర్ల మండల వెలుగు సమాఖ్య పై మండల సమైక్య కార్యాలయంలో వెలుగు యానిమేటర్ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో. అకౌంటెంట్, వెలుగు యానిమేటర్స్. సిబ్బంది పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర - నల్లజర్ల : రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని వాటిని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్నల ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యుద్ధన పూడి బ్రహ్మరాజు, మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, సర్పంచ్ టీ బాలయ్య, వ్యవసాయ అధికారి బి సోమశేఖర్, అధికారులు, రైతన్నలు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ హాస్పిటల్‌లో రోగులకు మందులు ఇవ్వండి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కార్మికుల ఆరోగ్య భీమా హాస్పిటల్ అయిన ఈఎస్ఐ హాస్పిటల్‌లో కార్మికులకు అనారోగ్యమై వారి కుటుంబ సభ్యులకు జ్వరము ఇతర అనారోగ్యాలకు బిపి షుగర్ వంటి రోగాలకు పరీక్షలు చేసి, తగిన మందులు ఇవ్వవలసిన హాస్పిటల్లో మూడు నెలలుగా మందులు లేవని చెబుతూ సీతంపేట వద్ద ఉన్న రూ.50 కోట్లు పైబడి కార్మికులు డబ్బుతో నిర్మించిన సుందరమైన హాస్పిటల్లో గాని, దాని అనుబంధంగా ఉన్న లాలా చెరువు ఇనిస్ పేట ధవలేశ్వరం ఇతర డిస్పెన్సరీస్ లో కార్మికుల కుటుంబాలు అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేసి మందులు ఇవ్వమని కోరుతున్న , మందులు లేవని మూడు మాసాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యం ఈఎస్ఐ హాస్పి టల్ ఏ రకమైన మం దులు లేకుండా ఉండడాన్ని కాల ముగింపు వచ్చిన కొన్ని రకాల మందుల్ని ఇచ్చి ఇవే మిగిలి ఉన్నాయని చెప్పడానికి కార్మిక కుటుంబాలు చాలా ఆందోళన చెందుతు న్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్న డూ లేని మందులు కొరత పెట్టి రోగులను ఇబ్బంది పాలు చేస్తున్న చర్యలను వెంటనే నివారిం చాలని అన్ని రకాల మందులు వెంటనే పెట్టి రోగు లను కాపాడాలని కార్మిక మంత్రి, ప్రజా ప్రతినిధులు వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ సీనియర్ నేత రామారావు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సుబ్రహ్మణ్య షష్టికి ఏర్పాట్లు ఎక్కడ?

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం శ్రీ భ్రమరాంబాసమేత మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవానికి కనీసం ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపీ గిరజాల వెంకటస్వామి నాయుడు కుటుంబ సభ్యులతో నిర్మించబడిన ఈఆలయంలోని షష్టి ఉత్సవాలను గతంలో గ్రామ రైతాంగం ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిపేవారు. క్రమేపి గ్రామ రైతు సంఘం ఆ బాధ్య తల నుంచి తప్పుకున్నారు. అయితే ముందు రోజు రాత్రి జరిగే స్వామివారి కల్యాణోత్సవాలను గిర జాల కుటుంబ సభ్యులు స్వీయ నిధులతో జరుపు తున్నారు. రథోత్సవం, తీర్థం జరిగే ఆ ప్రాంతం లో కాని, స్థానాలరేవులలో కానీ పంచాయతీ ఇప్పటివరకు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టక పోవడంతో ఆలయ పరిసరాలు చెత్తాచెదారం నిండి ఉండటంతో షష్టి ఉత్సవాలు రేపేనా అన్న ఆశ్చర్యం కలుగుతుంది. దీనిపై ఈవోను వివరణ కోరగా షష్టి ఉత్సవాలు మా ఎండోమెంట్ పరిధిలోనికి రావని మా వంతు బాధ్యతగా పంచాయతీ వారికి, పోలీసు వారికి, ఎలక్ట్రికల్ అధికారులకు, ప్రభుత్వ వైద్యాధికారులతో పాటు ఇతర శాఖల అధి కారులకు తెలియచేశామని తెలిపారు.

ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలి

రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల

విశాలాంధ్ర - కడియం : రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మండల కేంద్రమైన కడియం గ్రామంలో మంగళవారం జరిగిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో 46.86 లక్షల రైతు కుటుంబాలకు 6310 కోట్ల రూపాయలు అందజేశామని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే వారి ఖాతాలలో సొమ్మును జమ చేశామని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ, డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కల్పిస్తున్నదని తెలిపారు. డ్రోన్ల వినియోగం, యాంత్రికరణ, భూసార పరీక్షలు వంటి ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. రైతులకు ఏరువాక కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, సొసైటీ చైర్మన్ వెలుగుబంటి నాని, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, అన్నదేవుల చంటి, బోడపాటి గోపి, ముద్రగడ జమ్మి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, పాఠంశెట్టి రాంజీ, కాయల సత్యనారాయణ, తహసిల్దార్ ఎం సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

తాడిపూడిలో 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర - తాళ్లపూడి : రైతన్న మీ కోసం అనే కార్యక్రమంలో భాగంగా తాడిపూడి గ్రామంలో టీడీపీ నాయకులు, స్థానిక సొసైటీ అధ్యక్షులు నామా కొండ బాబు రైతాంగంతో మమేకమై చంద్ర బాబు ప్రభుత్వంలో రైతుకు జరిగే మేలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే ముప్పిడి ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ వివరాలను తెలియచేశారు. తాడిపూడి రైతులకు శుఖీభవ పథకం ద్వారా 338 మంది రైతులకి 7000రూ. చొప్పున రూ.23,66,000 మంజూరు అయిందని తెలియచేశారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో నామా కొండబాబు,కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రైతు పంట అగ్నికి ఆహుతి

పక్క పొలంలో తుక్కు తగలబెడుతుండగా ప్రమాదం

విశాలాంధ్ర - సీతానగరం : ఆరు గాలం రైతు కష్టం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. రఘుదేవపురం గ్రామ రెవెన్యూ పరిధిలో రఘుదేవపురం, శుద్ధమెట్ట రహదారిలో హనుమతురావు కోళ్ల ఫారాలు సమీపంలో మంగళవారం గుర్రాల సత్యనారాయణ అనే కౌలు రైతుకు చెందిన మూడు ఎకరాల మూడు సెంట్లు పొలంలో సుమారు ఒక ఎకరం ఐదు సెంట్ల వరి పంట అగ్నికి ఆహుతి అయ్యింది. దీనిని గమనించిన పక్క రైతులు మంటలను అదుపు చేసి మరింత పంట నష్టం జరగకుండా కాపాడారు. ఈ ప్రమాదంపై చుట్టుప్రక్కల రైతులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ పొలం పక్కన ఉన్న రైతు ఆకుమడి బాగు చేసుకుని దానిలో ఉన్న చెత్తకు నిప్పంటించడంతో గాలికి పక్కనే ఉన్న పొలంకు నిప్పు అంటుకుని పొలం అగ్నికి ఆహుతి అయిందని తెలిపారు. ఇదిలా ఉంటే ఆకుమడి బాగుచేసిన యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో అతనిని హుటాహుటిన రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఈ పంట నష్టంను తహసిల్దార్ ఏ శ్రీనివాస్, విఆర్ఓ అఖిల్, విఏఏ అచ్యుత్ పరిశీలించారు.

నాణ్యత లేని మట్టితో బర్మ్ నిర్మాణం పై రైతులు ఆగ్రహం

విశాలాంధ్ర - సీతా నగరం: మొదటి నుంచి బర్మ్ నిర్మాణం పై వివాదాలతో సాగుతున్న రోడ్డు మళ్ళీ రైతుల ఆగ్రహంతో నిలిచింది. మండలంలో రఘుదేవపురం, శుద్ధమెట్టకు వెళ్ళే సుమారు 3.3 కిలోమీటర్ల రహదారి రెండు నెలల క్రితం నిర్మాణం పూర్తి అయ్యింది. అయితే నిర్మాణం పూర్తయినప్పటికీ సిసి రోడ్ ఇరువైపులా బర్మ్ నిర్మాణం చేపట్టకపోవడంపై రైతులు ఆందోళన చేసిన తరువాత నిర్మాణం చేపట్టగా తక్కువ వెడల్పు, ఎత్తు వేస్తున్నారు అని నిలిపివేశారు. ఎట్టకేలకు మళ్ళీ ప్రారంభం అయ్యి కొంత వరకూ పూర్తి చేయగా మంగళవారం ఉదయం నుంచి నాణ్యమైన మట్టి వేయడం లేదు అని రైతులు నిలిపివేశారు. దీనిపై పంచాయితీ రాజ్ శాఖ ఏఈ జోయెల్ వివరణ కోరగా గుత్తేదారుడుతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా నాణ్యమైన మట్టి వేయించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

వైద్య, ఆరోగ్య చేనేత, జౌళి శాఖల అధికారులతో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సమీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : డిసెంబర్ 1 నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో పలు కీలక శాఖల అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు. కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్‌లో జిల్లా వాణిని బలంగా వినిపించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సమాయత్తమవుతున్నారు. ఇందుకోసం కాకినాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించి, అధికారుల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, చేనేత, జౌళి శాఖల ఉన్నతాధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఆసుపత్రులు అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పన, కొత్త ఆసుపత్రుల నిర్మాణం, కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు, అనంతరం చేనేత, జౌళి శాఖ అధికారులతో సమీక్షించి జిల్లాలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లాలో ఉన్న 23 వీవర్స్ సొసైటీలను మరింత బలోపేతం చేయడంతో పాటు, చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 4000 మంది కార్మికుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చర్చించి, కేంద్రం నుండి మరిన్ని నిధులు సాధించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరసింహ నాయక్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి బి తవిట నాయుడు, డిఓ రవికుమార్, ఏవోలు రాంబాబు, చేతన్, రాష్ట్ర పద్మశాలి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా వీర్రాజుకు పదోన్నతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలం సంధిపూడి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సన్ముఖి వీర్రాజుకు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి వచ్చింది. ఆయనను డాక్టర్ బీఅర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలలో అనేకమందికి పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మండలంలోని సచివాలయ ఉద్యోగులందరికీ సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిప్యూటీ ఎంపీడీవోగా వీర్రాజుకు పదోన్నతి ఇచ్చారు. రాయవరం మండలం పందలపాకలో జేఏబీసీగా ఉద్యోగంలో చేరిన ఈయన ఆ తర్వాత రోజుల్లో ఆలమూరు మండలంలోని అధిక శాతం ఉద్యోగం చేపట్టారు. ఏళ్ల తరబడి గ్రేడ్ 3, గ్రేడ్ 2, గ్రేడ్ 1 కార్యదర్శిగా పెద్దపళ్ల, చింతలూరు, సూర్యారావుపేట, పినపళ్ల, సంధిపూడి, గుమ్మిలేరు, మోదుకూరు, కలవచర్ల, ఆలమూరు గ్రామాల్లో ఆయన పనిచేశారు. అందుకునే పదవీ విరమణకు తక్కువ కాలం ఉన్నందున స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ఆయనను ఆలమూరు మండలానికే కేటాయించే విధంగా ఎమ్మెల్యే సత్యానందరావు అంగీకారం తెలిపారు. వీర్రాజును ఆలమూరులోనే నియమించే అవకాశాలున్నాయి. పదోన్నతి పొందిన వీర్రాజును ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామహలక్ష్మి రాం బాబు, ఎంపీడీవో ఎ రాజు, మండల టిడిపి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, సంధిపూడి, పినపళ్ల సర్పంచులు తోట భవానీ వెంకటేశ్వరరావు, సంగిత సుభాష్, సహచర గ్రామ కార్యదర్శులు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఐ పోలవరం గ్రామంలో మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, ఐ పోలవరం సొసైటీ చైర్మన్ కాకర్లపూడి బుజ్జి, కాకర్లపూడి రాజేష్ మరి కొంతమంది నాయకులతో కలిసి మంగళవారం ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాగిరాజు సూరిబాబు రాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు ప్రతీ రైతు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ధాన్యం అమ్మిన రెండు వారాల్లో రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్య కర్తలు సొసైటీ, అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతు సంక్షేమానికి పాటుపడుతుందని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చెప్పారు. అన్నదాత సుఖీభవ, రైతు సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో మంగళవారం పర్యటించారు. నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తూ పథక లక్ష్యాలు, ప్రయోజనాలు రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని. ఇది రైతుల పై భారం తగ్గించి, సమయానికి విత్తనాలు వేయడానికి, పంటలను సాగు చేసేందుకు ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామా రావు, వైస్ చైర్మన్ సుంకర సోమరాజు భవాని, సిబిఎన్ ఆర్మీ నియోజవర్గ కోఆర్డినే టర్ యాళ్ల జగదీష్, ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, సత్యం శెట్టి సీత బాబు, కొప్పన నాని, రామిశెట్టి మున్నిబు, టీవీ మెకానిక్ సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి దడాల నాగ మహేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణ పై అవగాహన

విశాలాంధ్ర - కరప : కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు పాల్గొని ప్లాస్టిక్ పై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాల పట్ల గ్రామస్తులు సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. తడి పొడి చెత్త సేకరణ, సంపూర్ణ పారిశుధ్యం పై ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన కాకినాడ సాధ్యం

విశాలాంధ్ర - కాకినాడ : స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన కాకినాడ నిర్మాణంలో ప్రజల సహకారమే కీలకమని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన సర్కిల్-5, 7, 11, 12 పరిధిలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా కమిషనర్ స్థానికులతో ముచ్చటిస్తూ, ఇంటింటికీ పారిశుద్ధ్య కార్మికులు సమయానికి చేరుతున్నారా, చెత్త సేకరణ సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను స్వయంగా విచారించారు. చెత్త వర్గీకరణపై అవగాహన కల్పిస్తూ "తడి-పొడి చెత్తను వేరుచేసి ఇవ్వడం నగర పరిశుభ్రతకు అత్యంత కీలకం" అని పేర్కొన్నారు. కార్మికులు రాని రోజుల్లో చెత్తను రోడ్లపై వేయడం పూర్తిగా మానుకోవాలని, ఇంట్లోనే నిల్వచేసి తదుపరి రోజు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. "పరిశుభ్రమైన కాకినాడ కోసం ప్రజల భాగస్వామ్యమే ప్రధాన శక్తి. ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించినప్పుడే పరిశుభ్ర నగర లక్ష్యం నిజం అవుతుంది" అని కమిషనర్ స్పష్టం చేశారు. పర్యటనలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక ప్రమాద బీమా చెక్ అందజేత

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన లక్కాకుల వెంకటేశ్వరరావు (కొండ) ప్రమాదంలో మృతి చెందాడు. మంగళగిరిలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా మృతుడి కుమారుడు అయిన తాతబ్బాయికి జనసేన పార్టీ క్రియాశీలక ప్రమాద బీమా చెక్‌ను అందజేశారు. జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సూచనల మేరకు ఉప్పలపాడు గ్రామానికి చెందిన సత్తి సోమరాజు బాధ్యత తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్స్ స్వయంగా మా దగ్గరకు తిరిగి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వారికి పంపించి మంజూరు చేయించినట్లు తాతబ్బాయి తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్‌కు, సత్తి సోమరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియా వాలంటీర్ మింగి వెంకటసత్యనారాయణ(శ్రీను), జనసైనికులు అడబాల వీరబాబు, రమణ, ఎద్దు శ్రీను, నాగేంద్ర, పాల్గొన్నారు.

ఐదు సూత్రాలపై అవగాహన

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలపై అవగాహన చేసుకోవాలని రాష్ట్ర ప్రస్తుత శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎం రజనీకుమారి అన్నారు. మంగళవారం యు కొత్తపల్లి మండలం శీలంవారి పాలెం, కాకినాడ రూరల్ మండలం తమ్మవరం రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ, విజ యవాడ, అదనపు సంచాలకులు డాక్టర్ ఎన్ రజిని కుమారి మాట్లాడుతూ రాష్ట్ర స్థూల విలువ జోడింపునకు పశుసంవర్ధక శాఖ ద్వారా పాలు, గ్రుడ్లు, మాంసం ఎంతో దోహద పడతా యని. వీటిని పెంపొదించండతోనే పాడిరైతులకు, రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా కె కృష్ణమూర్తి సంయుక్త సంచాలకులు వారు పాల్గొని "రైతన్న మీకోసం" ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాలు కార్యక్రమం ప్రారంభించారు. మేకలకు మసూచి టీకా, పశువులలో దొమ్మ టీకా వేయడం జరిగింది. ఈ కార్యక్రమలలో డా అంబేద్కర్, ఉప సంచాలకులు, కాకినాడ, డా రాంప్రసాద్, ఉప సంచాలకులు, విజయవాడ, డా రమేష్ చంద్ర సహాయ సంచాలకులు పిఠాపురం, డా కె ప్రత్యూష, నాగులాపల్ల పశు వైద్యులు, డా ప్రసాద్, డా నవీన్, కాకినాడ పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు. సుమారు 65-పశువులకు వివిధ రకాల మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కొనేందుకు నూతన చైతన్యం 4.0ను "మార్పు కోసం ముందడుగు"

విశాలాంధ్ర - కాకినాడ : లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కొనేందుకు నూతన చైతన్యం 4.0ను "మార్పు కోసం ముందడుగు" వికసిత గ్రామీణ భారత్ దిశగా సమ్మిళత వృద్ధికి ఆర్థిక సాధికారతకు మహిళలే ముందు ఉండాలనే నినాదంతో జిల్లాల స్థాయిలో జెండర్ కార్యక్రమములు నిర్వహిస్తున్నట్టు కాకినాడ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి శ్రీనివాసురావు అన్నారు. నూతన చైతన్యం 4.0 ప్రచారాన్ని మంగళవారం న్యూఢిల్లీ నుంచి వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి కాకినాడ గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుంచి డీఆర్డీఏ పీడీ జి శ్రీనివాసురావు, జిల్లా సమాఖ్య సభ్యులు, సిబ్బందితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా లింగ అసమానత్వ సమస్యలను ఎదుర్కొనే లక్ష్యంతో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు నూతన చైతన్యం 4.0 "మార్పు కోసం ముందడుగు" వికసిత గ్రామీణ భారతదేశగా సమ్మిళిత వృద్ధికి ఆర్థిక సాధికారతకు మహిళలే ముందుండాలనే నినాదంతో జిల్లాలో లింగ సమానత్వంపై ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ, సంఘ స్థాయిలను భాగస్వామ్యం చేస్తామన్నారు. ప్రాముఖ్యంగా పంచాయత్ రాజ్, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్, జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, యూత్ వెల్ఫేర్, పాఠశాల విద్యా, సాంఘిక సంక్షేమం, పౌర సంబంధాలు, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ (జూా)ల సమన్వయంతో జిల్లాసమాఖ్య వారితో జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా జిల్లాలోని అన్నీ మండలములలో నేటి నుంచి నెల రోజుల పాటు వివిధ కార్యక్రమములు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీడి ఎంఎం జిలాని, డీపీఎంలు, అన్ని మండలాల జిల్లా సమైక్య సభ్యులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజోలులో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన వివరాలు

విశాలాంధ్ర - రాజోలు : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బుధవారం రాజోలు నియోజకవర్గంలో పర్యటన వివరాలు తహశీల్దార్ భాస్కర్ మంగళవారం తెలిపారు. రాజమండ్రి నుంచి ఉదయం 10:10 నిమిషాలకు మలికిపురం మండలం గూడపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో 10:20 నిమిషాలకు కేశనపల్లి గ్రామంలో కొబ్బరి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతారు. 11.00 గంటలకు రోడ్డు మార్గంలో కేశనపల్లి నుండి శివకోడు హైవే పక్కన ఏర్పాటు చేసిన సభా ప్రాంగానికి చేరుకొని గంట పాటు ప్రసంగిస్తారు. ఫల అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు. అనంతరం 12.20కి శివకోడు నుండి రాజమండ్రి బయలుదేరి వెళ్తతారు. సభ ప్రాంగణం వద్ద కలెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.10 లక్షలు

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం ఎఎఫ్‌డీపీ జూనియర్ కళాశాల అభివృద్ధికి కెనరా బ్యాంక్ సీఈవో కలిదిండి సత్యనారాయణ రాజు సిఎస్ఆర్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేసారని లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రుద్రరాజు గోపాల కృష్ణరాజు తెలిపారు. మంగళవారం మలికిపురం మండలం లక్కవరం బ్రాంచ్‌కు వచ్చిన ఆయనను గోపాల కృష్ణరాజు కలిసి అభినందనలు తెలిపారు. ఈ నిధులతో విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్స్, జనరేటర్, వాటర్ ప్లాంట్, జిరాక్స్ మిషన్ సమకురుస్తారని తెలిపారు.

రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్టమ్మ చెరువు ఫ్లైఓవర్ వద్ద రోడ్డు పనులకు మంగళవారం గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజలపూడి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రాజలపూడి భీముడు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మా అసోసియేషన్ సభ్యుడు రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర - అల్లవరం : శ్రీకృష్ణాష్టమి చార్టబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రతినిధిగా, లయన్స్ జిల్లా చైర్మన్‌గా, ఇస్కాన్ లైఫ్ సభ్య లుగా, రెడ్ క్రాస్ లైఫ్ సభ్యులుగా.సంస్కార భారతి సభ్యులుగా, వాకర్స్ క్లబ్ బోర్డ్ సభ్యునిగా, శ్రీ శ్రీ కళావేదిక సభ్యులుగా నటుడు గా"మా"అసోసియేషన్ లైఫ్ సభ్యులుగా, టెలివిజన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లైఫ్ సభ్యులుగా, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సభ్యులుగా, అనేక ఆధ్యాత్మిక సేవా రంగాలలో చేస్తున్న సేవలను గుర్తించి 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పుర స్కరించుకుని మంగళవారం కన్వెన్షన్ సెంటర్, హోటల్ ఐలాపురం, గాంధీనగర్, విజయవాడలో బిజెపి లీడర్ ఎమ్ ఎల్సి సోమువీర్రాజు, ఏపి స్టేట్ మహిళా చైర్పర్సన్ డా రాయపాటి శైలజ చేతుల మీదు గాలి ఇన్స్పైర్ నేషనల్ అవార్డ్‌కు తీసుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ చదరంగం పోటీల్లో డిపిఎస్ విద్యార్థిని సాన్వి ప్రతిభ

విశాలాంధ్ర - అమలాపురం : విజయవాడలో జరిగిన అంతర్జాతీయ బిలో 1800 రేటింగ్ చెస్ టోర్నమెంట్లో అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న బి సాన్వి ఉత్తమమైన ప్రతిభతో అండర్-7 బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించిందని కోచ్ వి శ్రీనుబాబు తెలియ జేశారు. విజయం సాధించిన సాన్వి కృష్ణా డిస్ట్రిక్ట్ కలెక్టర్ డా జి లక్ష్మిష మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు చేతుల మీదుగా ట్రోఫీ, నగదు బహుమతి అందుకోవడం హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయ బృందం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఉమెన్ చెస్ దిగ్గజం కోనేరు హంపి తండ్రి కె అశోక్ విజేతలకు అభినందనలు తెలిపారు. సాన్విని స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యాల మను విహార్ చైర్మన్ నాయుడు అభినందించారు.

రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండ

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - మామిడికుదురు : రైతులు అందరూ ప్రభుత్వ పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మాకనపాలెం గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పియమ్ కిసాన్ ద్వారా ఇప్పటి వరకూ ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు విడతలలో 14000 రూపాయలు ఆర్థిక సాయం అందింస్తున్నారు. మూడవ విడత 6,000 రూపాయిలు జనవరి నెలలో అందిస్తారు. రైతులకు ధాన్యం కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ, రాయితీ పై విత్తనాలు, యంత్రపరికరాల అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల బాబూరావు, ఎంపీటీసీ వలవల సాయిబాబు, జన సేన మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, నగరం పిఏసీఎస్ చైర్మన్ ఈలి శ్రీని వాస్‌రావు, మండల వ్యవసాయాధికారి యన్‌వివి సత్య నారాయణ, రైతులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - కొత్తపేట : రైతులు సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి సేద్యంకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. కొత్తపేట మండలం, బిళ్లకుర్రు శివారు కముజువారిపాలెం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పెట్టుబడి సహాయం, వ్యవసాయ పరమైన అవకాశాల గురించి వారికి వివరించారు. లోడింగ్ లోడింగ్ అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాతల అభివృద్ధి కోసం అన్ని విభాగాల్లో కట్టుబడిట్టంగా కృషి చేస్తోందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేసిందని తెలిపారు. పంచసూత్రాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామని వివరించారు. ప్రకృతి సేద్యం, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు తిరిగి రావాల్సిన అవసరం ఉందని సూచిం చారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియో గాన్ని ప్రోత్సహిస్తున్నామని, పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాల కింద రైతులకు రెండు విడతల్లో రూ.14,000 చొప్పున అందజేశామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన రూ.13,500తో రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా రైతులకు 35% సబ్సిడీతో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతు కుటుంబాల మహిళలు, యువతకు సబ్సిడీ రుణాల ద్వారా పరిశ్రమలు స్థాపించు కునేం దుకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అవగా హన కార్యక్రమాల నిర్వహణ కోసం రావుల పాలెంలో 10 రోజుల్లో ప్రత్యేక ఆఫీసు ఏర్పాటు చేస్తామని, నాలుగు మండలాల రైతులు అక్కడికి వెళ్లి పరిశ్రమ లపై పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు.

పెనుమల్లలో అక్రమ ఉప్పునీటి ఆక్వా చెరువులు తొలగించాలి

-జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని పెనుమల్ల గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి ఆక్వా రొయ్యలు సాగు చేస్తున్న వారిపై చర్య తీసుకుని కొబ్బరి తోటలను కాపాడాలని స్థానిక రైతులు కొండేటి సత్యనారాయణ, ధన లక్ష్మి, రేలంగి వరలక్ష్మి, జాను శ్యామలా దేవి తదితరులు కోనసీమ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కొబ్బరి తోటలు, నివాస గృహాలను ఆనుకుని ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా 10 నుంచి 15 ఎకరాలలో అక్రమ ఉప్పు నీటి ఆక్వా సాగు చేయడం వలన తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఉప్పు నీరు కాలుష్యంతో అనారోగ్యం బారిన పడుతున్నామని, ఒక్కో రైతుకు 10 నుండి 40 కొబ్బరి చెట్లు ఉప్పు నీటి ప్రభావంతో చనిపోయాయని, తాగునీరు అసౌకర్యంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామన్నారు. పక్కనే ఉన్న దేవస్థానం భూములు కూడా పండకపోవడంతో ఆదాయం లేక గుడిలో దీపం పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. ఈ చెరువులు వల్ల భూగర్భ జలాలు ఉప్పుగా మారిపోయాయని ఆందోళన చెందారు. స్థానిక రైతులు వంగా మల్లికార్జునరావు, కొండేటి సత్యనారాయణ, మురుకూరి ప్రసాద్, కట్ట వేణుగోపాల్ తదితరులు 15 ఎకరాల వరకు కొబ్బరి తోటలను అనుకుని ఉప్పునీటి చెరువులను అక్రమంగా తవ్వేసారని, వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఆ ఫిర్యాదులో బాధిత రైతులు కోరారు. జిల్లా గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదు చేసినా స్థానిక రెవెన్యూ మత్స్యశాఖ అధికారులు మొక్కుబడిగా విచారణ చేసి ఏ చర్య తీసుకోవడం లేదని రైతుల ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ప్రభుత్వ జీవోలు ప్రకారం వెంటనే అక్రమ ఉప్పునీటి చెరువులను తొలగించాలని వారు ఆ ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : మండలంలోని సాకుర్రు గ్రామానికి చెందిన ఆకుల సత్యవతికి 23300 రూపాయలు బొంతు మణికంఠకి 28500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు మెట్ల రమణ బాబు, అధికారి జయ వెంకటలక్ష్మి, చొల్లంగి సాయిబాబా, ముత్తాబత్తుల రమణ, బండారు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితుల ఖాతాల్లో నగదు జమ

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అల్లాడి దేవ్ కుమార్ ఆధ్వర్యంలో మొంథా తుఫాను బాధితులకు బ్యాంకు ఖాతాలలో నగదు జమ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య తిథిగా ఢిల్లీకి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా హెన్నా పాల్గొని బోడసకుర్రు గ్రామ మహిళలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం 122 మంది గ్రామ మహిళలకు ఒక్కొక్కరికి రూ.4 వేల 500 చొప్పున ఖాతాలకు నగదు సంబంధించి పత్రాలను డా హెన్నా, గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు, దళిత బహుజన రిసోర్స్ స్టేట్ కో ఆర్డినేటర్ హేమ లత అందజేశారు. గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ వారు తుఫాన్ బాధితులకు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశ్యంతో మా గ్రామంలో 125 కుటుంబాల మహిళలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం సంతోషంగా ఉందన్నారు. మా గ్రామ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు బత్తుల సునీత, మట్టా జయలక్ష్మి, మట్టపర్తి నాగమణి, అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంతు హరి కృష్ణ, విప్పర్తి రామకృష్ణ, భూషణం తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌పిల బదిలీల మినహాయింపు కోసం వినతి పత్రం

విశాలాంధ్ర - రామచంద్ర పురం : రామచంద్రపురం నియోజకవర్గం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని క్లస్టర్ కాంప్లెక్సులు మినహాయించి మిగిలిన 29 మంది సిఆ రపిలను బదిలీలు నిమ్మితం కాకినాడ, అల్లూరి సీతా రామ రాజు జిల్లాలకు వెళ్లాలని జిల్లా అధికారులు ఆదేశించగా, వారు తమ గోడు రామచంద్రపురం, కొత్తపేట డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి రామలక్ష్మ ఐమూర్తి, జిల్లా జేవీసీ చైర్మన్ సిహెచ్ వెంకన్నబాబు ఆధ్వర్యంలో తమ సమస్యలను వినతి పత్రం రూపం లో అందజేశారు. చాలి, చాలని జీతాలు తో బతుకుతున్నామని, కనీస వేతనం, ట్రావెలింగ్ అలవెన్స్ కూడా లేకుండా దూరం ప్రయాణం చేస్తే మా బ్రతుకులు, మా పిల్లలు చదువులు, ఎలా అని వాపోయారు. మమల్ని సొంతమండలాలలోనే కొనసాగించాలని ఉప విద్యాశాఖాధికారిని కోరారు. ఈ సమస్య పై డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించి పై అధికారులు దృష్టిలో పెడతామని తెలిపారు.

రాష్ట్ర పండుగగా జగన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - అమలాపురం : డాబిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి ఏపీఎస్డీ స డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు.

పాలనలో మార్పులు ప్రగతిలో మన్ననలు

- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- రైతు భద్రతే కూటమి ధ్యేయం
- సంపత్ నగరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర - రాజానగరం : ఎన్డీఏ కూటమి పాలనలో కొద్దిపాటి మార్పులు చేస్తూ ప్రగతిలో అందరి మన్ననలు మార్కులు సాధిస్తున్నామని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని సంపత్ నగరం గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి,జనసేన పార్టీ నాసేనా కోసం నావంతు రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల వెంకట లక్ష్మి, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ తదితరులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ రైతు భద్రతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులు నమ్మకాన్ని ప్రభుత్వం అన్నివేళలా నిలబెట్టు కుంటుందని చెప్పారు. రైతులు కష్టపడి పండించిన వరి పంటలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని,కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చెల్లించాల్సిన బకాయిలు రూ:1674 కోట్లు, రైస్ మిల్లర్లకు బకాయి పెట్టిన రూ:1100 కోట్లలో:రూ. 470 కోట్లును కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. డిసెంబర్ 31నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ ధాన్యం కొను గోలు పూర్తి అవుతుందన్నారు.తూర్పు గోదావరి జిల్లా రైతులు, అధికారులు సమన్వయం తో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆదర్శంగా అమలు చేస్తున్నా రని కితాబిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 89 వేల మంది రైతుల నుండి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 430 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడించారు. రాజానగరం నియోజకవర్గంలో 1.24 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదు అయినట్లు వివరించారు. ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యం ఇస్తూ ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్న దన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తదుపరి వారి నుంచి వేలి ముద్రలు తీసుకున్న రెండు గంటల్లో నగదు జమ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్,రుడా చైర్పర్సన్ బొడ్డు వెంకటరమణ, ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, డి.ఎస్వో వి.పార్వతి, డి.ఎం.సి.ఎస్. బి.గణేష్‌కుమార్, డి.సి.వో ఎం. వెంకటరమణ, డి.సి.సి.బి చైర్మన్ తుమ్మల బాబీ, సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుదీర్,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : ఉద్యోగులు కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంటి చూపు విషయంలో అశ్రద్ధ చేయకుండా వైద్యులు చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఉద్యోగుల కోసం ఉద్దరాజు వెంకట సుబ్బరాజు మెమోరియల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అవయవాలలో కన్నా కళ్ళు ఎంతో ముఖ్యమైనవని, ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నేడు ఆధునిక జీవన శైలిలో వయసుతో నిమిత్తం లేకుండా బిపి, షుగర్ లతో ఎక్కువ మంది బాధపడుతున్నారన్నారు. చాలా వ్యాధులు కంటి చూపుపై ప్రభావం చూపుతాయి అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ సమావేశ మందిరం పక్కనే ఉన్న మహిళల టాయిలెట్స్ పరిశీలించి టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మహిళ టాయిలెట్స్ లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డిని ఆదేశించారు.

ప్రపంచంలోనే అత్యున్నతమైనది భారత రాజ్యాంగం : ఎంపీ మహేష్

విశాలాంధ్ర - ఏలూరు : దేశ చరిత్రలో 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభచే ఆమోదించబడి 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక మైలురాయిగా మారిందనటంలో సందేహం లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఎంపీ శుభాకాంక్షలు తెలియచేశారు. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులను ఇస్తుందని, మన బాధ్యతలను వివరించి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం విలువలను తెలియచేస్తుందన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకుని అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరం సమాన హక్కులు, స్వేచ్ఛ అనుభవిస్తున్నామన్నారు. ఎన్నో గొప్ప చదువులు చదువుకున్నప్పటికీ తన ప్రతిభను తన తెలివితేటలను భారత దేశ అభివృద్ధికి, సమానత్వం కోసం ధారపోసిన వ్యక్తి అంబేద్కర్ అని, అందుకే ఆయన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణ సంకటం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట సీతారామ కాలనీలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు ప్రాణ సంకట పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో విద్యుత్ లైన్లు ఇళ్లకు తగిలేలా ఉండడంతో ఆ ప్రాంత పేద ప్రజలు, దళితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన, ఫిర్యాదు చేసిన ఫలితం దక్కటం లేదని వాపోతున్నారు. దళితులు, పేదలు ఈ ప్రాంతంలో అధికంగా ఉన్న అధికారులకు ప్రజా ప్రతినిధులకు పట్టడం లేదన్నారు. విద్యుత్ లైన్లు మార్చేందుకు విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెప్పటం విచిత్రంగా ఉందని ఆప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలంటే లెక్కలేని పరిస్థితి ఏర్పడిందనీ చిన్నపిల్లలు డాబా పైకి వెళితే అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భయపడుతూ బతకాల్సి వస్తుందని అదేవిధంగా గతంలో సామర్లకోటలో విద్యుత్ ప్రమాదాల సంభవించడం ప్రజలు ప్రాణాలను కోల్పోవడం పరిపాటిగా మారిందన్నారు. పిల్లి చెలగాటం ఎలుక్కి ప్రాణ సంగతం అన్న చందాన...విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి, పేదల పాలిటి శాపంగా మారింది. ఎప్పుడు ఎవరి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలని, విద్యుత్తు లైన్లను మార్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాగసూరి వేణుగోపాల్‌కు రామానుజన్ అవార్డు

విశాలాంధ్ర - రామచంద్రపురం : 2025వ సంవత్సరమునకు రామానుజన్ గణిత అవార్డును ప్రముఖ గణిత, సైన్స్, సాహిత్య, వ్యాసకర్త డా"నాగ సూరి వేణుగోపాల్‌కు అందచేయనున్నట్లు రామా నుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కెవివి సత్యనారాయణ తెలిపారు. స్థానిక వీవీ కాలే జ్‌లో డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్న రామానుజన్ గణిత అకాడమీ 36వ వార్షి కోత్సవ సభలో గణిత అవార్డును ప్రదానం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తారీకు 1961వ సంవత్సరంలో అనంతపురం జిల్లాలో జన్మించారని, గణిత శాస్త్ర పరంగా ఎంతో లోతైన అధ్యయనాన్ని చేశారన్నారు. 1998లో ప్రచు రితమైన "సైన్స్ వైతాళికులు "నుండి నేటి వరకు సుమారు 75 పైగా గ్రం థాలు రచించారని నేషనల్ బుక్ ట్రస్ట్, సాహిత్య అకాడమీ, తెలుగు, ద్రవిడ విశ్వవిద్యాలయాలు, ఎమెస్కో వంటి సంస్థలు ఈయన బుక్స్ ప్రచురించారని సమా జాన్ని విజ్ఞానవంతంగా తీర్చదిద్దాలని హేతుబద్ధతను రంగరించడమే నాగసూరి లక్ష్యమని రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె కృష్ణ సాయి, అకా డమీ కార్యవర్గ సభ్యులు వీ నాగార్జున తెలిపారు. ఇంతటి విశిష్ట వ్యక్తికి రామా నుజన్ గణిత అవార్డును సాంప్రదాయ బద్ధంగా రూ.20,000 నగదుతో సత్కరిస్తున్నట్లు డాక్టర్ కేవివి సత్యనారాయణ తెలిపారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : కార్మికులకు,ఉద్యోగులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. సుందర్ బాబు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని మంగళవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్" నిబంధనలతో తక్కువ కాల వ్యవధికి కార్మికులను నియమించడం సులభమవుతుందని నెలల కొద్దీ పని చేసి, పింఛను, గ్రాట్యుటీ, ప్రమోషన్ అవకాశాలు లభించవని. కార్మికులు ఎప్పటికీ ఔట్‌సోర్సింగ్‌లోనే ఉండిపోతారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయిని యావత్ కార్మిక వర్గం చట్టాలు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కళ్యాణ రాజేష్ వద్దాది శ్యామ్ పూజారి వాసు కారంకి దుర్గాప్రసాద్ మీసాల శంకర జ్యోతి మీసాల వరలక్ష్మి అల్లం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక బరోసా

విశాలాంధ్ర - సీతా నగరం: సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక బరోసా కల్పి స్తుందని రాజానగరం నియో జకవర్గ టీడీపీ ఇంచార్జి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మంగళవారం మండలంలో సింగవరం, వంగలపూడి గ్రామ పంచాయతీల పరిధిలో సీఎం సహాయ నిధి చెక్కులను కూటమి నాయకులు, ప్రజలు సమక్షంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చెక్కులను పంపిణీ చేశారు. దీనిలో గుమ్మళ్ళ పోసిరత్నం, కోమిరెడ్డి గంగరావు, సంగన నాగ వెంకట వరలక్ష్మి, గుర్రం దవనయ్య అనే లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం ఆసుపత్రి ఖర్చులు మోయలేని భారం కాకూడదు అనే సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక బరోసా కల్పిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో సంక్షేమం, అభి వృద్ధి పెద్ద పీట వేస్తూ ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తిమ్మరావు, నాయకులు గద్దె వెంకట కృష్ణ చౌదరి, వలవల రాజా, సర్పంచ్ సంగన చిన్నపోసియ్య పాల్గొన్నారు.

కంప్యూటర్ హార్డ్‌వేర్‌లో యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర ఏలూరు: జిల్లాలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్‌వేర్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి ప్రధానాచార్యుడు డి.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్, పెరిఫెరల్స్ (కంప్యూటర్ హార్డ్‌వేర్) కోర్స్ లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ లేక అంత కంటే ఎక్కువ ఉత్తీర్ణులైన వారు 15 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 30వ తేదీ నాటికి దరఖాస్తులు ఏలూరులో నరసింహారావు పేట,జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల తమ కార్యాలయానికి అందించాలని, వివరాలకు:9493482414 నెంబర్‌ను సంప్రదించగల రన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

విశాలాంధ్ర -నూజివీడు : నితిన్ వీరయ్య చౌదరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూజివీడు బాయ్స్ హై స్కూల్‌లో ఉన్న మండల పరిషత్ ఫౌండేషన్ స్కూలులో పిల్లలకు ఆరోగ్యవంతంగా

ఉండడానికి వాటర్ బాటిల్స్‌ను, స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ బాటిల్స్ లో మంచినీళ్లు తాగడం వల్ల వచ్చే అనారోగ్యాల గురించి ఉపాధ్యాయులు వివరించి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ బాటిల్స్ లో తాగడానికి విడిచి పెట్టాలని కోరారు. ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం నాయకులు పొట్లూరి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేగే విజయలక్ష్మి, పొట్లూరి ఇందిరా గాంధీ మరియు ఎంఈఓ పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

దళిత ఐక్య వేదిక

విశాలాంధ్ర -భీమవరం: రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలు ముందుకు రావాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర

అధ్యక్షుడు గంటా సుందరకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం భీమవరం మండలం కొవ్వాడ గ్రామంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటా రాజ్యాంగం పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికి కులం, మతం, (స్త్రీ, పురుష, ధనిక, పేద భేదాలు లేకుండ అందరికి సమానత్వ హక్కు సాంస్కృతిక విద్యావిషయక హక్కు, మత స్వేచ్ఛ , రాజ్యాంగ పరిహారం హక్కులను రాజ్యాంగ ప్రసాదించిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో బట్టు సతీష్, బి.నాని, పాల విజయ్, బత్తుల ఆనంద్, దెక్కపాటి రవి, గంటా ప్రేమనందం తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న స్వామి క్షేత్రానికి పాదయాత్రగా మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీ రమణి

విశాలాంధ్ర -ద్వారకాతిరుమల: 2024 లో చంద్రబాబు నాయుడు గ ముఖ్యమంత్రి అవాలనీ రాక్షస పాలన పోయి మంచి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ద్వారకాతిరుమల నుంచి సింహాచలం వరకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్న మొగతడకల

శ్రీనివాసరావు, సతీమణి మాజీ జడ్పిటిసి సభ్యులు లక్ష్మీ రమణి మొక్కును తిరుచుకోవటానికి మంగళవారం ఉదయం బయలుదేరి మొదటిగా ద్వారకాతిరుమల చిన్న వెంకన్నను దర్శనం చేసుకుని అనంతరం కాలినడకన సింహాచలం అప్పన్న స్వామి వారి దర్శనం కొరకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మొగతడకల శ్రీనివాసరావు, మొగతడకల సంజీవ్ చౌదరి, మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, పాకనాటి శేషుబాబు, బొండాద సత్తిబాబు, మహంకాళి గంగాధర్ రావు, తెలుబాబీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించండి

విశాలాంధ్ర - గోపాలపురం : వ్యక్తి గత శుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని సర్పంచి జానకూటి మణెమ్మ కోరారు. మంగళవారం మండలంలోని వాదాల కొండ గ్రామపంచాయతీ కార్యాలయము దగ్గర చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మణెమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలందరూ తమ ఇంటి వద్ద ఏర్పడిన తడి చెత్త పొడి చెత్తలను వేరుపరిచి ప్రతిరోజు వస్తున్న చెంత సేకరణ వాహనాన్ని సద్వినియోగం చేసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇప్పటికే గ్రామంలో ఒక వాహనం తిరుగుతుందని, వాదాలకుంట ఎదుగుంట గ్రామస్తులు ఈ వాహనాలను సద్వినియో గం చేసుకొని పరిశుభ్రతను పాటించుట ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ వల్లభనేని సత్యనారాయణ, సెక్రటరీ చిన్న వెంకయ్యమ్మ వార్డు మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - గోకవరం : విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటం కాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సిబ్బంది వీరబాబు, బాబీ, తదితరులు పాల్గొన్నారు.

షష్టి మహోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామం షష్టి మహోత్సవంలో భాగంగా ఈరోజు మూడో రోజుగా పురస్కరించుకుని మంగళవారం స్వామివారికి ఉదయ కాలం నందు విశేషంగా పంచామృతాలతో అభిషేకం గావించుకుని సాయంకాలం 6:30 గంటలకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నాం కళ్యాణం పీటల మీద చలంచర్ల వీర వెంకట రాము, సౌజన్య దంపతులు మరియు సుతాపల్లి వెంకట రామారావు లక్ష్మీ అపర్ణ దంపతులు కూర్చు నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అఖండం వీర వెంకటరాజు శర్మ వారి సతీష్ కుమార్ శర్మ వంశీకృష్ణ మూర్తి శర్మ ,ఆలయ కమిటీ వారు ఓరుగంటి లక్ష్మీపతి రాజు కాట్రు భీమరాజు జల్లు రాంబాబు అంబటి వీర వెంకట సత్యనారాయణ భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేస్తారు

ఏటా షష్ఠి తిరునాళ్ళు 'ఊరి' కే ఓ ప్రత్యేకత తెచ్చే

విశాలాంధ్ర- ఉంగుటూరు: అద్దేపల్లి వారి ఆడపడుచు. శానం వారి ఇంటి కోడలు. ఆమె పేరు నాగమణి ఆమెకి 14 ఏటనే వివాహమయ్యింది. ఓ ఆడ బిడ్డకి జన్మనిచ్చింది. ఆ వెంటనే తనువు చాలించింది. తన తల్లి తండ్రులకు కలలో కనిపించి, తాను సర్ప రూపం ధరించానని, గుడిని నిర్మించి, పూజలు జరిపించమని నిర్దేశించింది. ఆ ప్రకారం అద్దేపల్లి కొండయ్య, సోమాయమ్మ దంపతులు ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం 1935 లో నిర్మాణం గావించి, నాగమ్మ తల్లీ పుట్ట, పూజలు ప్రారంభించారు. అదే సంవత్సరం నుండి ఏటా మార్గశిర శు ద్ధషష్ఠి మొదలు 5 రోజులు షష్ఠి ఉత్సవాలు నిర్వహణ ప్రారంభించారు. గత 90 ఏళ్ళుగా వైభవంగా జరుగుతున్నవి. క్రమంగా ఏడు రోజుల పాటు షష్ఠి నిర్వహణ ప్రారంభించారు. ప్రస్తుతం ఈ నెల 26 నుండి

డిసెంబర్ 2 వరకు 91 వ షష్ఠి ఉత్సవాలు జరపోతున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లు జరిగాయి.కైకరం ఏడు రోజుల షష్ఠికి మొదలైన సందడి కైకరం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు ఈ నెల 26 నుండి ఏడు రోజులు పాటు జరుగనున్న నేపథ్యంలో ఆలయ ఆవరణలో మంగళవారం రంగుల రాట్నాలు, జయింట్ వీల్స్ తదితరములు అప్పుడే తరలివచ్చాయి. సుబ్బారాయుడి షష్ఠి.... చూసి వద్దాం రండి అంటూ ఉత్సాహపడే సందర్భం వచ్చేసింది. అదిగో రంగుల రాట్నం.... అంటూ సంబరపడిపోతున్నారు చిన్నారులు.

ధాన్యం కొనుగోలు సమస్యలపై ఫిర్యాదు చేయండి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: ధాన్యం కొనుగోలు, రవాణా, తూకం మొదలైన అంశాలపై ఏ సందేహాలున్నా స్థానిక అధికారులను సంప్రదించాలని, క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాకపోతే ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ 81216 76653, 1800 425 1291 నెంబర్లకు తెలపాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి, గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రము సిబ్బంది, వ్యవసాయ

సహాయకులు, విఆర్ఓ, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని ఆయన సూచించారు. రాబోయే ఐదారు రోజుల్లో వర్షాలు పెరిగే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని వరి కోతను ముందుగానే పూర్తి చేసి, సమీప రైతు సేవా కేంద్రములో ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు.

గ్రామాలలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సభలు

విశాలాంధ్ర- పాలకోడేరు :పాలకోడేరు మండలంలో 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై గ్రామస్థాయిలో సామాజిక తనిఖీ బృందం పర్యటించి ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తారని ఎంపీడీవో వి. రెడ్డియ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ఈ నెల 24 నుంచి 28 వరకు గరగపర్రు గ్రామంలోనూ, 29 నుంచి డిసెంబర్ 3 వరకు మైప గ్రామంలోనూ, డిసెంబర్ 4 నుండి 9వ తేదీ వరకు విస్సాకోడేరు గ్రామంలోనూ, డిసెంబర్ 10 నుండి 16 వరకు వేండ్ర గ్రామంలోనూ, డిసెంబర్ 17 నుండి 19 వరకు గొరగనమూడి గ్రామంలోనూ, డిసెంబర్ 20 నుండి 24 వరకు కుముదవల్లి గ్రామంలోనూ డిసెంబర్ 26 నుండి 31 వరకు పెన్నాడ అగ్రహారం గ్రామంలో ఆయా సామాజిక తనిఖీ బృందం పర్యటించి ప్రతి గ్రామంలో చివరి రోజున గ్రామ పంచాయతీ వద్ద సాయంత్రం మూడు గంటలకు గ్రామసభ నిర్వహిస్తారని తద్వారా గ్రామాలలో వేసిన పనులలో ఏమైనా అవకతవకలు ఉన్నట్లయితే సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారని అయిల్ తెలిపారు.

నేడు మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -భీమవరం: ఒక కుటుంబం -ఒక పారిశ్రామిక వేత్త కార్యక్రమంలో భాగంగా మెప్మా, నిపుణ సంయుక్త ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యుల పిల్లలకు నేడు బుధవారం ఉదయం 9 గం"లకు మునిసిపల్ కార్యాలయంలో ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.హెప్సిబా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జస్ట్ డయల్, రిలయన్స్ హెల్త్ ఇన్సూరెన్స్, ఆక్సిస్ బ్యాంకు, పేటిఎం, ఎల్ అండ్ టి, మెడ్ ప్లస్, ప్రీమియం హెల్త్ కేర్, ది ముతూట్ , అపోలో ఫార్మసీ, ట్రెంట్ లిమిటెడ్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి 16 కంపెనీలతో జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. మెప్మా, నిపుణలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన నిరుద్యోగ, యువతీ యువకులు అందరు వారి వారి విద్యార్హత లకు సంబంధించిన సర్టిఫికెట్ లతో ఇంటర్వ్యూ లకు హాజరు కావలెనని, ఇంటర్వ్యూలు పూర్తి అయినా వెంటనే సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు.

చర్చికి 30 బస్తాలు సిమెంటు సహాయం

విశాలాంధ్ర - పోడూరు : పోడూరు మండలం మట్టపర్రు గ్రామ ఆదిఆంధ్ర పేటలో నూతనంగా నిర్మాణం చేస్తున్న చర్చికి సహాయం చేయవలసిందిగా సంఘ సభ్యులు రాష్ట్ర

జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును కోరారు. చర్చి సభ్యులకు 30 బస్తాల సిమెంట్ ను ధర్మారావు ఫౌండేషన్ ద్వారా చర్చికి అందచేసారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కూటమి నాయకులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో జండర్ సమానత్వ ర్యాలీ

విశాలాంధ్ర - రౌతులపూడి : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రౌతులపూడి మండల సమాఖ్య ఏపిఎం కె త్రినాధమ్మ మండలంలోని మహిళా సంఘాలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. సమానత్వం కోసం పురుషులు మరియు మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, వనరులు, గౌరవం నేడు సమాజంలో కల్పించబడుతుందని ఆమె తెలిపారు. గ్రామాలలో మహిళలు చదువుకోడానికి ముందుకు రావాలని దీని ద్వారా గ్రామీణ పేదరికం నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని ఏపిఎం కే త్రినాధమ్మ తెలిపారు. దీని ద్వారా స్త్రీల పట్ల వివక్ష లేకుండా, విద్య, ఉపాధి, నాయకత్వం వంటి రంగాలలో సమాన అవకాశాలను ఉంటాయన్నారు. మహిళల సంరక్షణ హక్కుల కొరకు అనేక చట్టాలు రూపొందించారని గుర్తు చేశారు. విద్య బాలికలు ఆరోగ్యం, అధిక ఆదాయాలను సంపాదించడానికి మరియు కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. లింగాలకు ప్రయోజనం చేకూర్చే బలమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది మరియు సమాజంలో మెరుగైన ఆరోగ్యానికి దారితీస్తుంది వివరించారు. పిల్లల మరణాల, ప్రసూతి మరణాల రేట్లు తగ్గుతాయి మరియు పిల్లల పెరుగుదల తగ్గుతుంది ఆమె తెలిపారు. అనంతరం మహిళా సమైక్య ఆఫీస్ నుండి జెండర్ సమానత్వం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రత్నరాజు, సీత, మండల వ్యాప్త సిఎఫ్‌లో మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం పూతరేకులకు మరో గౌరవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని ప్రసిద్ధ సంప్రదాయ మిఠాయి ఆత్రేయపురం పూతరేకులు మరొక విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకుంది. దేశ అత్యున్నత న్యాయపీఠం సుప్రీం కోర్ట్ నూతన ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ జీ చేతులకు ఫికానా ఆత్రేయపురం పూతరేకులు అందజేయడం స్థానికులలో ఆనందం, ఉత్సాహాన్ని కలిగించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్యాకింగ్ నాణ్యతను స్వయంగా పరిశీలించగా, ఉత్పత్తి శుభ్రత, సొగసైన తయారీ విధానంపై ప్రత్యేకంగా ప్రశంసించినట్లు తెలిసింది. ఫికానా ఫుడ్స్ యజమాని గాదిరాజు ప్రసాదరాజు ఈ అవకాశాన్ని గౌరవంగా భావిస్తూ, “మా ప్రాంతీయ సంప్రదాయాన్ని జాతీయ స్థాయిలో ప్రతిష్టింపజేసినందుకు ఇది మా కోసం గొప్ప మైలురాయి” అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది మనోజ్ మాకిరెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆత్రేయపురం పూతరేకుల తయారీ, నాణ్యత, ప్యాకింగ్, దేశవ్యాప్త గుర్తింపు పొందడంలో ఫికానా సంస్థ చేసిన కృషిని ఆయన అభినందించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, ఫికానా ఫుడ్స్ తయారు చేసే సంప్రదాయ ఆత్రేయపురం పూతరేకులును మహాప్రసాదంగా కూడా ఎంపిక చేయడం మరో గర్వ కారణంగా నిలిచింది. స్థానిక శ్రామిక నైపుణ్యం, సంప్రదాయం, స్వచ్ఛతకు ప్రతీకగా నిలిచిన ఈ తీపి వంటకం జాతీయ అంచెలపైకి ఎదుగుతోంది.

తోట నరసింహంకు వైసిపి నాయకులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గోకవరం : మాజీ మంత్రివర్యులు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం వాణి దంపతులకు గోకవరం వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తోట నరసింహం వాణి దంపతుల 38వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కాకినాడలో ఆయన ఇంటికి వెళ్లి పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తోలేటి రాంప్రసాద్, కాకినాడ జిల్లా టియుసి వైస్ ప్రెసిడెంట్ నరాలశెట్టి నరసయ్య, గోకవరం మండల యువజన విభాగం అధ్యక్షుడు బొర్రా శేఖర్, గోకవరం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు కోసిన అరుణ్ కుమార్,

గోకవరం టౌన్ అధ్యక్షుడు బాడితబోయినా చిన్న, గోకవరం మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నండూరీ బుజ్జి, గోకవరం మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇనకోటి దివాణం తదితరులు ఉన్నారు.

మొంథా తుఫాన్ బాధితులకు స్వచ్ఛంద సంస్థల సాయం

విశాలాంధ్ర - కాట్రేనికోన : గుంటూరుకు చెందిన దళిత్ బహుజన రిసోర్స్ సెంటర్, క్రిస్టియన్ ఏయిడ్ స్వచ్ఛందసేవా సంస్థల సౌజన్యంతో మొంథ తుఫాన్ బాధితులకు చేయూతనిచ్చారు. కాట్రేనికోన గ్రామంలో మంగళవారం ఆర్థిక సాయం అందించారు. తుఫాన్ దెబ్బకు కూలి పనులు లేకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ స్వచ్ఛంద సేవా సంస్థల సాయం కోరారు. అయా సంస్థల ప్రతినిధులకు విపత్తు వల్ల సంభవించిన నష్టాలను కష్టాలను వివరించి గ్రామ ప్రజలందరికీ ఆర్థిక సాయం అందించాలని సర్పంచ్ కోరారు. దీంతో స్వచ్ఛంద సేవా సంస్థలు సోమవారం నుండి డిబిటి పద్ధతిలో తుఫాన్ బాధితులకు సాయం అందించడం ప్రారంభించారు. మంగళవారం కాట్రేనికోన పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ ఎక్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ సర్పంచ్ సుధాకర్ చొరవతోనే అధికమంది బాధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేదవారికి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. డిబీఆర్సి ధ స్టార్ట్ నెట్వర్క్, క్రిస్టియన్ ఏయిడ్ సహకారంతో డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 2500 మంది పేద ప్రజలకు ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున అందజేస్తున్నామన్నారు. వీటితో పాటు రగ్గు, నిత్యావసర వస్తువులు, వంటపాత్రలతో కూడిన ఒక్కోటి 6 వేల విలువ చేసే 300 కిట్లను ప్రజలకు అందించామన్నారు. కాట్రేనికోన పంచాయతీ వద్ద లబ్ధిదారులకు కిట్లు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చొరవను, సేవా గుణాన్ని సంస్థల ప్రతినిధులు అభినందించారు. భవిష్యత్తులో ఏదైనా సహాయం చేసే అవకాశం ఉంటే కాట్రెనికోన పంచాయతికి ప్రాధాన్యమిస్తామన్నారు. ఇంతటి సాయన్ని తుఫాన్ బాధితులకు అందించిన సంస్థ సభ్యులకు సర్పంచ్ సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శామ్యూల్, అనిల్ కుమార్, డా ప్రవీణ్ కుమార్, డా హెన్నా, హేమలత,వెంకటేశ్వరరావు స్థానికులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అమ్మవార్లకు పాల కావిళ్ళతో ఉత్సవం

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం శంకవరం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్వామి, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి ఆలయ అర్చకులు చదువులసాయికుమార్ శర్మ బొండా ఫణీంద్ర రమ్య దంపతుల చేత గణపతి పూజతో ప్రారంభించి ఉత్సవమూర్తులకు పుణ్యాహవచనం, రక్షాబంధన ధారణ, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ముత్తయిదువులు బుధవారం జరిగే స్వామి, అమ్మవార్ల వివాహ వేడుకను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో పసుపు దంపుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫణీంద్ర రమ్య దంపతుల చేతుల మీదుగా ముత్తైదువులకు తాంబూలాలు అందజేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పాల కావిళ్ళతో గ్రామోత్సవం జరిపి ప్రజలకు కనువిందు చేశారు. గ్రామోత్సవం అనంతరం భక్తుల సమక్షంలో మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. నీరాజనం, మంత్రపుష్పములతో స్వామి, అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. బొండా జగదీష్ రాణి దంపతుల చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు మాట్లాడుతూ 26వ తేదీ బుధవారం షష్టి పురస్కరించుకుని ఆలయం వద్ద మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిస్తామని, అదే రోజు రాత్రికి స్వామి, భక్తుల సమక్షంలోఅమ్మవార్లకు దివ్య కళ్యాణం భక్తుల సమక్షంలో వైభవంగా జరిపించి, అనంతరం బాణాసంచా కాల్చబడునని లోవ రాజు తెలిపారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే షష్టి మహోత్సవం ప్రజల సహకారం, భక్తుల విరాళాలతో నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

శంకర్ నేత్రాలయ ఉచిత కంటిపొర చికిత్స శిబిరం

విశాలాంధ్ర - సామర్లకోట : పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద ఈనెల 27 నుంచి డిసెంబర్ 3వ తేదీవరకు ఉచిత కంటిపొర చికిత్స శిబిరం జరగనున్నట్టు నిర్వాహకులు గద్ద మనుగు శివ, కందూరి శ్యామ్, మీసాల సునీత, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీశ్ మోహన్ తెలిపారు. మంగళవారం భీమేశ్వర స్వామి ఆలయ సమీపాన గల టూరిజం బిల్డింగ్‌లో ఆలయ ఈవో బల్ల నీలకంఠం ఆధ్వ ర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులు, ఆలయ కమిటీ నాయకులు మాట్లాడుతూ శ్రీశంకర నెత్రాలయ కంటి వైద్యాశాల, ఎర్నేని కుటుంబం, నటరాజ నాట్యంజలి (అమెరి కా)ల సహకారంతో భీమేశ్వర ఆల యం ఆధ్వర్యంలో ఈ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 27 నుంచి మార్చి 3వ తేదీ వరకు 7 రోజులు పాటు కంటి పొర (శుక్లం) ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ లు అవరమైన వారికి డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు సుమారు 5కోట్ల విలువుగల అత్యాధునికమైన బస్సులలో కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిభిరాన్ని సామర్లకోట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్ రావు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ, కంచర్ల సుష్మా మోహిని తదితరులు పాల్గొన్నారు.

మణికంఠ వారాహి అమ్మవారికి వెండి ఆభరణాల అలంకరణ

విశాలాంధ్ర - పెదపూడి : మండలం గొల్లలమామిడాడ, బిక్కవోలు రోడ్డు నందు వెలసిన శ్రీ మణికంఠ స్వామి వారి దేవస్థానంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే ప్రాణ ప్రతిష్ట చేయబడిన ఏకైక వారాహిమత ఆలయంలో పంచమి సందర్భముగా తెల్లవారుజాము నుండి భక్తుల ఆధ్వర్యంలో వారాహి అమ్మ మూలమూర్తికి పంచామృత మహా అభిషేకాన్ని వారాహి మాత ఉపాసకులు ఆలయ ప్రధాన అర్చ కులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గణపతి ఆవాహన మహా పంచామృత అభిషేకము, కుంకుమ పూజ నిర్వహించి అమ్మవారికి కంద హారతి ఏక హారతి పంచ హారతి నక్షత్ర హారతులను అందజేశారు. భక్తులు వారాహి అమ్మ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కోరిన కోర్కెలు తీర్చే శీఘ్రదేవత వారాహిమతకు మామిడాడుకు చెందిన ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి 25000 విలువ కలిగిన వెండి రుద్రాక్షమాలను, మేడపాటి శ్రీకాంత్ రెడ్డి వారాహి అమ్మ ఉత్సవమూర్తికి 20వేల విలువ కలిగిన వెండి కిరీటమును, నల్లమిల్లి గణేష్ రెడ్డి 75 వేలు విలువ కలిగిన హస్తములను, వానపల్లి వెంకట గణేష్ అందజేసిన మంగళ సూత్రములు, చైతన్య బ్యాంకర్స్ సౌజన్యంతో అమ్మ వారి ముఖ అలంకారములు భక్తుల సహాయ సహకారంతో తయారు చేసిన వివిధ వెండి వస్తువులను శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించి అలంకరించారు.

సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న వల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. బుధవారం షష్ఠి సందర్భంగా ముందురోజు పంచమికి కల్యాణం నిర్వహిస్తారు. అర్చకులు బ్రహ్మశ్రీయన మండ్ర సుబ్బారావు, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో పురోహితులు బ్రహ్మశ్రీ నాగా భట్ల రామకృష్ణ మూర్తి, అపర్ణ దంపతులు కల్యా ణం జరిపించారు. కార్యక్రమంలో భాగంగా రెండ వరోజు అభిషేకాలు, తీర్థం, ముడవ రోజు త్రిశూల స్నానం, పుష్పోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.